Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

సోమవారం, ఆగస్టు 4, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## 7న 'ఇండియా' కూటమి విందు భేటీ



న్యూఢిలీ: బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ముందు చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ(ఎస్ఐఆర్) విషయంలో విపక్ష 'ఇండియా'కూటమి నేతలు కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్నికల సంఘంపై తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారు. ఈ అంశంపై వెంటనే చర్చించాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను సైతం స్తంభింపజేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలపై చర్చించేందుకు సమావేశం కావాలని విపక్ష కూటమి నేతలు నిర్ణయించారు.

# నేడు కాంగ్రెస్ చలో ఢిల్లీ



హైదరాబాద్ : బిసి రిజర్వేషన్ల సాధన కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ తన ఈ పోరాటాన్ని మరింత ఉత్పృతపరచాలని సంకల్పించింది. ఇందులో భాగంగా బిల్లుకు ఆమోదం తెలపాలని కేంద్రంపై వత్తిడి తెచ్చేందుకు ఈ నెల 5, 6, 7 తేదీల్లో హస్తినలో చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాల్సిందిగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపునిచ్చింది. కార్యకర్తల కోసం 4న (సోమవారం) చర్లపల్లి నుంచి హస్తినకు ప్రత్యేక రైలు ఏర్పాటు చేసింది. ఈ రైలులోనే కార్యకర్తలతో పాటు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర నాయకులూ వెళ్ళనున్నారు. కాగా మీనాక్షి, మహేష్ కుమార్ గౌడ్ నాగ్‌పూర్ నుంచి విమానంలో ఢిల్లీకి చేరుకుంటారు. బిసి రిజర్వేషన్ల సాధన కోసం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించారు. బిసిల ఓట్లు కొల్లగొట్టేందుకు బిసి బిల్లు, ఆర్డినెన్స్ పేరిట కాంగ్రెస్ డ్రామా చేస్తున్నదన్న విపక్షాల విమర్శలతో ముఖ్యమంత్రితో సహా కాంగ్రెస్ ముఖ్య నాయకులంతా మరింత పట్టుదలగా సాధించేందుకు కృషి చేస్తున్నారు. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు గత నెల 31న ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రంగారెడ్డి జిల్లా పరిగిలో పాదయాత్రకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఈ నెల 6వ తేదీ వరకూ తొలి విడత పాదయాత్ర కొనసాగాల్సి ఉండగా, ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా కార్యక్రమం ఉన్నందున ఈ పాదయాత్రకు సోమవారం స్మాల్ బ్రేక్ ఇవ్వనున్నారు.

**ఆందోళన కార్యక్రమం ఇలా..**

4న చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఉదయం 9 గంటలకు ప్రత్యేక రైలు హస్తినకు బయలుదేరనున్నది. ప్రతి జిల్లా పార్టీ అధ్యక్షుడు తప్పని సరిగా జిల్లా కమిటీతో సహకరించుకుంటూ ముఖ్యమైన ద్వితీయ శ్రేణి నాయకులను, కార్యకర్తలను వెంట తీసుకుని రావాల్సి ఉంది. ఇదిలాఉండగా ఈ రైలులో నాయకులు, కార్యకర్తలతో పాటు మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ కూడా వెళ్ళనున్నారు. అయితే మార్గమధ్యంలో నాగ్‌పూర్ వద్ద వారిరువురు విమానంలో ఢిల్లీకి చేరుకుంటారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మంత్రివర్గ సహచరులతో ఢిల్లీకి చేరుకుంటారు. 5న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహా ధర్నాలో పాల్గొంటారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ తదితరులు ఈ ధర్నాలో పాల్గొంటారు. ఢిల్లీ దద్దరిల్లేలా మహా ధర్నా నిర్వహించాలన్నది రేవంత్ రెడ్డి ఆలోచన. ఆ మర్నాడు 6న పార్లమెంటులో బిసి బిల్లుకు వాయిదా తీర్మానాన్ని కాంగ్రెస్ ఎంపీలతో ప్రతిపాదించాలని, 7న రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి వినతి పత్రం సమర్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన తర్వాత పాదయాత్ర కొనసాగించాలని పిసిసి భావిస్తున్నది. అయితే పాద యాత్ర తేదీలను ఖరారు చేయలేదు.

**సాధించే వరకు విశ్రమించేది లేదు..**

ఇదిలాఉండగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేంత వరకూ విశ్రమించ రాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిర్ణయం తీసుకున్నారు. బిసిలకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామని ముఖ్యమంత్రి లోగడ చెప్పిన సంగతి తెలిసిందే. కాగా సెప్టెంబర్ నెలాఖరులోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌కు ఇబ్బందికరమైన పరిస్థితి

(మిగతా 2వ పేజీలో)





# కెసిఆర్ లేకుండా నల్గొండ లిల్లీపుట్ ఎవరు?

**ఇంటి ఆడబిడ్డపై వ్యాఖ్యలు చేస్తే బిఆర్ఎస్ సోదరులు మాట్లాడలేదు**

**నాపై కుట్ర చేస్తుంది బిఆర్ఎస్‌లోని పెద్ద నాయకుడె**

**72 గంటల దీక్షకు ధర్నాకు అనుమతి రాకపోతే నా నివాసం నుంచైనా దీక్ష కొనసాగిస్తా**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత**

**నా ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి కవితకు ఉన్న జ్ఞానానికి జోహార్లు: కవితకు జగదీష్ కౌంటర్**

హైదరాబాద్ : బిఆర్ఎస్‌లోని పెద్ద నాయకులే తనపై అనుచిత వ్యాఖ్యలు చేసేలా ప్రోత్సహించారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. అందుకే ఇంటి ఆడబిడ్డ మీద వ్యాఖ్యలు చేస్తే బిఆర్ఎస్ నాయకులు ఎవరూ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లాలో ఒక్కటి మినహా అన్ని సీట్ల ఓటమికి కారణమైన లిల్లీపుడ్ నేత తన గురించి మాట్లాడుతారా..? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ లేకుండా ఆ లిల్లీపుడ్ ఎవరు? అని ప్రశ్నించారు. కెసిఆర్ లేకపోతే బిఆర్ఎస్‌లో ఉన్న ఏ నాయకుడైనా ఎవరు ప్రజలకు మనందరినీ పరిచయం చేసింది కెసిఆరే కదా..? అని అడిగారు. ఈ లిల్లీపుట్ నాయకుడు మాట్లాడగానే నిన్న మొన్న బిఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన చిన్న పిల్లగాడు కూడా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అసలు ఎవరు మీరు తెలంగాణ ఉద్యమంతో సంబంధం ఏంది..? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వచ్చి పదవులు పొంది తన మీదనే మాట్లాడుతరా..? అని నిలదీశారు. బిజెపి ఎంపి సిఎం రమేష్ వ్యాఖ్యలకు, తన లేఖ లీక్ అయ్యేందుకు, బిఆర్ఎస్‌లోని ఇతర పరిణామాలకు సంబంధం ఉందేమోనని అనుమానం వ్యక్తం చేశారు. తనపైన వ్యాఖ్యల వెనక ఓ బిఆర్ఎస్ పెద్ద నాయకుడి హస్తం ఉందని, అందుకే బిఆర్ఎస్ నాయకులెవరూ స్పందించలేదని తాను బలంగా నమ్ముతున్నానని పేర్కొన్నారు. ఆ కుట్ర చేసిన పెద్ద నాయకులు తన దగ్గర ఎవరో పది మందిని పెట్టి తన దగ్గర జరిగే అంశాల సమాచారం ఎప్పటికప్పుడు తీసుకుంటున్నామని చావు తెలివి తేటలు ప్రదర్శిస్తున్నారని, కానీ ఆ బాగా

(మిగతా 2వ పేజీలో)



## రాష్ట్రపతితో ప్రధాని, హోంమంత్రి భేటీ

## రేవంత్ వ్యాఖ్యలకు రాజగోపాల్ కౌంటర్





## ఏపీ, తెలంగాణకు భారీ వర్ష సూచన

ఉపరితల ఆవర్తనంతో రెండ్రోజులు వర్షాలు

దక్షిణ కోస్తా, రాయలసీమ, తెలంగాణకు వర్ష సూచన

ఉత్తరాంధ్రలో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

### మెగా టెక్స్‌టైల్ పార్కుతో

# వేలకోట్ల పెట్టుబడులు

**ప్రత్యక్షంగా, పరోక్షంగా 2 లక్షల మందికి ఉపాధి**

**చేనేత దినోత్సవంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**చేనేత పరిశ్రమను జీడీపీలో 5 శాతానికి తీసుకెళ్లాలి**

**ప్రపంచంలో ఎక్కడ చూసినా మన ఉత్పత్తులే ఉండాలి**



మాదాపూర్ (హైదరాబాద్): దేశంలో ఏడు మెగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేయనున్నట్టు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఇందులో ఒకటి రాష్ట్రంలోని వరంగల్‌లో ఏర్పాటు కానుందని చెప్పారు. టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుతో వేల కోట్లలో పెట్టుబడులు వస్తాయని పేర్కొన్నారు. 2 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. మాదాపూర్‌లోని శిల్పారామం ఎత్నిక్ హాల్‌లో ఆదివారం నేషనల్ హ్యాండ్లూమ్ డే నిర్వహించారు. హైదరాబాద్ వీవర్స్ సర్వీస్ సెంటర్, హ్యాండ్లూమ్స్ డెవలప్‌మెంట్ కమిషనర్, కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో

(మిగతా 2వ పేజీలో)



# లోకేశ్ మాటలు పట్టించుకోం: మంత్రి ఉత్తమ్

**ఏపీ ప్రతిపాదిత బనకచర్లను వ్యతిరేకిస్తున్నాం**

**మా ఫిర్యాదుతోనే కేంద్రం ఆ ప్రాజెక్టును తిరస్కరించింది**

**గోదావరిలో 968 టీఎంసీల వాటా వాడుకొనేలా ప్రాజెక్టులు కడతాం**

**రామగుండం ఎత్తిపోతల ప్రారంభోత్సవంలో మంత్రి ఉత్తమ్**

పెద్దపల్లి: 'నారా లోకేశ్ సహా ఏపీ మంత్రుల మాటలు పట్టించుకోం. ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్టును పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. అది తెలంగాణ నీటిహక్కుల ఉల్లంఘనే అవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి, నేను పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. మా ఫిర్యాదుతోనే బనకచర్లను కేంద్ర జలసంఘం తిరస్కరించింది. ఏపీ సీఎంతో జరిగిన సమావేశంలోనూ మేం బనకచర్లను వ్యతిరేకించాం'అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ వద్ద రామగుండం ఎత్తిపోతల పథకాన్ని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుదిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఉత్తమ్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ఏపీ మంత్రుల మాటలను పట్టుకొని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పంపుతున్నారని విమర్శించారు. గోదావరి జలాలను రాయలసీమకు తీసుకువెళ్తానని కేసీఆర్ గతంలో అన్నారని ఆయన గుర్తుచేశారు. గోదావరిలో

(మిగతా 2వ పేజీలో)

# చుక్క నీటినీ వదులుకోం: భట్టి

ప్రతి ఎకరాకు నీరందేలా పకడ్బందీ కార్యాచరణ

పదేళ్లలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ముదిగొండ: తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన సాగునీటి వాటాలో ఒక్క చుక్క నీటిని కూడా వదులుకోబోమని, తమకు రాజకీయాల కంటే రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బనకచర్ల పాపం బీఆర్ఎస్‌దేనని, ఈ విషయంలో ఏపీ ప్రభుత్వ కుట్రలను అడ్డుకుని తీరతామని అన్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం కమలాపురంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో రూ.10 కోట్లతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల గోదాముల పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో 5.91 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములే రైతులకు అందుబాటులో ఉండేవని,

(మిగతా 2వ పేజీలో)

# కెసిఆర్ లేకుండా నల్గొండ లిల్లీపుట్ ఎవరు?





పెద్దగా ఉన్న నాయకుడికి అర్థం కావల్సింది ఏంటంటే అక్కడ ఏం జరుగుతుందో కూడా తనకు సమాచారం వస్తనే ఉంటదని చెప్పారు. ఆయన ఎవరిని ఏ టైంలో కలిసారు తరపై వ్యాఖ్యలు చేయటానికి ఎవరిని ప్రోత్సహించారు. ఆయన ఎంత కింద స్థాయికి దిగజారి ఒక ఆడబిడ్డ మీద అటువంటి వ్యాఖ్యలు చేయించారో తాను గమనిస్తున్నానని పేర్కొన్నారు. తాను బలంగా కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతున్నా. ఇప్పుడు తనను ఏదో ఒంటరి చేసి తన మీద ఇటువంటి వ్యాఖ్యలు చేయించి శునకానందం పొందొచ్చు అని, కచ్చితంగా అది తిరిగి కొట్టే సమయం వస్తదని చెప్పారు. తాను భయపడే వ్యక్తిని కాదు అని, తెలంగాణ కోసమే కొట్లాడానని అన్నారు.

**కాంగ్రెస్, బిజెపి పార్టీల నాటకాలు**

బిసి రిజర్వేషన్ల సాధన కోసం సోమవారం నుంచి ఇందిరాపార్క్ వద్ద 72 గంటల దీక్ష చేసేందుకు ప్రభుత్వాన్ని అనుమతి అడిగితే స్పందన లేదని ఎంఎల్‌సి కవిత అన్నారు. బిసి బిల్లు అంశంలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు నాటకాలాడుతున్నాయని ఆమె విమర్శించారు. రాష్ట్రపతి దగ్గరున్న బిల్లు విషయంలో సిఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టుకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. సోమవారం తలపెట్టే ధర్నాకు ప్రభుత్వం నుంచి అనుమతి రాకపోతే తన నివాసం నుంచైనా దీక్ష కొనసాగిస్తానని ఆమె స్పష్టం చేశారు. గాంధేయ మార్గంలో అన్నం తినకుండా, నీళ్లు తాగకుండా 72 గంటలు దీక్ష చేస్తున్నట్లు వెల్లడించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా కాంగ్రెస్, బిజెపి కలిసి నాటకాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్ నేతలు ఎవరూ బిసి రిజర్వేషన్ల గురించి మాట్లాడట్లేదని తెలిపారు.

**కెసిఆర్ శత్రువుల వ్యాఖ్యలను కవిత వల్లె వేశారు : జగదీష్‌రెడ్డి**

కెసిఆర్‌కు బద్ధ శత్రువులుగా ఉన్న వాళ్లు, బిఆర్ఎస్‌ను ఖతం చేయాలని చూస్తున్న వారు ఏం మాట్లాడుతున్నారో.. కవిత అదే మాట్లాడుతున్నారని విమర్శించారు. కెసిఆర్ శత్రువులు ఉపయోగించిన పదాలను కవిత వల్లె వేస్తున్నారని ఆక్షేపించారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. తన ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి కవితకు ఉన్న జ్ఞానానికి జోహార్లు అంటూ ఎద్దేవా చేశారు. నల్గొండ జిల్లాలో 25 ఏళ్లల్లో జరిగిన ఉద్యమాలు, గెలుపునకు తాను బాధ్యుడను అయితే ఓటమికి కూడా తానే బాధ్యును అని పేర్కొన్నారు. పార్టీ అంతిమంగా ఫైనల్ అని, తాను పార్టీకి సైనికుడిని అని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. వ్యక్తులుగా ఏదో చేస్తామని అంటే వారి భ్రమ అని ఎద్దేవా చేశారు. కొంతమంది ఏదో చేయాలని ఊహించుకుంటున్నారని విమర్శించారు. తాను కెసిఆర్‌ను ఈ మధ్య కాలంలో తాను 50సార్లు కలిశానని, కెసిఆర్‌తో బనకచర్ల, కాళేశ్వరం నీళ్లు, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలపైనే చర్చించామని స్పష్టత ఇచ్చారు. కెసిఆర్ జరిగిన సమావేశంలో నిమిషం సమయం కూడా కవిత గురించి చర్చించలేదని తాను చెప్పానని పేర్కొన్నారు. కెసిఆర్ లేకపోతే ఎవరూ లేరని, అందులో ఎలాంటి సందేహం లేదని తేల్చిచెప్పారు. తాను చావు తప్పి కన్నులొట్ట బోయినట్లు ఎంఎల్ఏగా గెలిచానని.. కానీ కొంతమంది గెలవలేదు కదా..? అని ప్రశ్నించారు. కవితపై ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు తన దృష్టికి రాలేదని చెప్పారు. తన దృష్టికి వచ్చి ఉంటే స్పందించేవాడినని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.

# ఏపీ, తెలంగాణకు భారీ వర్ష సూచన.. ఈ జిల్లాల్లో గట్టి వానలు

### ఉపరితల ఆవర్తనంతో రెండ్రోజులు వర్షాలు

### దక్షిణ కోస్తా, రాయలసీమ, తెలంగాణకు వర్ష సూచన

### ఉత్తరాంధ్రలో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

విశాఖపట్నం: ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రాష్ట్ర ప్రజలకు ఉపరితల ఆవర్తనం కాస్త ఉపశమనం కలిగించనుంది. ఉత్తర తమిళనాడు, నైరుతి బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో ఆదివారం ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది సముద్ర మట్టానికి 1.5 నుంచి 4.5 కి.మీ. ఎత్తులో విస్తరించి ఉంది. దీని ప్రభావం దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలపై కనిపించనుంది. ఈ క్రమంలో సోమ, మంగళవారాల్లో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడా తేలి కపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయి. పలుచోట్ల పిడుగులు పడే ప్రమాదం ఉంది. అదేవిధంగా.. ఉత్తరాంధ్రులో మాత్రం ఒకట్రెండుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలుంటాయి. తీరం వెంబడి 40 నుంచి 50 కి.మీ. వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. అల్పపీడనం కారణంగా తెలంగాణలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. నేడు తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ వర్షాలు ఉరుములు, మెరుపులతో కూడి ఉంటాయని, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. నేడు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, హన్మకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలపై ఈ వాయుగుండం ప్రభావం అధికంగా ఉంటుందని అధికారులు వివరించారు. ఆగస్టు 5 తర్వాత రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. గత 24 గంటల్లో నారాయణపేట జిల్లాలోని మాగనూరులో అత్యధికంగా 3.13 సెం.మీ. వర్షపాతం నమోదు కాగా, కామారెడ్డి జిల్లాలోని జుక్కల్‌లో 2.74 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఇక ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ రాష్ట్రంలో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవలేదు. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఉత్తర భారతదేశం వైపు ఎక్కువగా కేంద్రీకృతం కావడంతో ఆ ప్రాంతంలో భారీ వర్షాలు కురిశాయి. నైరుతి గాలులు పొడిబారిపోవడం కూడా వర్షాలు తగ్గడానికి ఒక ముఖ్య కారణంగా నిపుణులు పేర్కొన్నారు.

# రేవంత్ వ్యాఖ్యలకు రాజగోపాల్‌రెడ్డి కౌంటర్

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్‌లో మరోసారి రాజకీయం ఆసక్తికరంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మళ్లీ కౌంటరిచ్చారు. ఇటీవల రేవంత్.. సోషల్ మీడియా జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలపై రాజగోపాల్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ట్విట్టర్ వేదికగా..'ప్రజల కోసం సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న సోషల్ మీడియాను పాలకులు గౌరవించాలే తప్ప అవమానించడం సబబు కాదు. తెలంగాణ సమాజ ఆకాంక్షల మేరకు సోషల్ మీడియా మొదట్నుంచి తన శక్తి కొద్దీ పనిచేస్తూనే ఉంది. నిబద్ధతతో పనిచేసే సోషల్ మీడియా జర్నలిస్టులకు నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది. సోషల్ మీడియా జర్నలిస్టులను దూరం పెట్టాలంటూ ప్రధాన మీడియా వారిని ఎగదోయడం ముమ్మాటికీ విభజించి పాలించడమే. ఇలాంటి కుటిల పన్నాగాలను తెలంగాణ సమాజం సహించదు' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో, ఆయన వ్యాఖ్యలపై కొత్త చర్చ నడుస్తోంది. ప్రజల కోసం సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న సోషల్ మీడియాను పాలకులు గౌరవించాలే తప్ప అవమానించడం సబబు కాదు. తెలంగాణ సమాజ ఆకాంక్షల మేరకు సోషల్ మీడియా మొదట్నుంచి తన శక్తి కొద్దీ పనిచేస్తూనే ఉంది. నిబద్ధతతో పనిచేసే సోషల్ మీడియా జర్నలిస్టులకు నా మద్దతు%ౌ

**రేవంత్ వ్యాఖ్యలు..**

ఇదిలా ఉండగా.. కొద్దిరోజుల క్రితం సీఎం రేవంత్‌రెడ్డి ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ..'జర్నలిజం డెఫినేషన్ మారిందని అన్నారు. సోషల్ మీడియా పేరుతో జర్నలిజంలోకి వస్తున్నా వారి విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా జర్నలిస్టులను వేరే చేయాలని.. వాళ్లను వేరుగా కూర్చోబెట్టాలని పాత్రికేయులకు సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ రోజు మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ఎవరు పడితే వాడు జర్నలిస్ట్ అని గొప్పలు చెప్పుకుంటున్నారు. పెన్ను పేపర్ ఇస్తే ఏబీసీడీలు కూడా రాయలేని వారు కూడా నేను జర్నలిస్ట్‌ని అంటారన్నారు. ఏం జర్నలిస్ట్ అని అడిగితే సోషల్ మీడియా జర్నలిస్ట్ అంటున్నారు. వాడు ఎప్పుడైన జర్నలిజం స్కూల్‌లో చదివిండా? లేకపోతే ఓనమాలు మొత్తం అయినా వస్తాయా అంటే రెండూ రావు. రోడ్లమీద ఆవారాగా తిరిగేటోడు.. ఎక్కువ తిట్లొచ్చినోడు, ఏందంటే అదే మాట్లాడేటోడే జర్నలిజం అనే ముసుగు తొడుక్కొని అందరి పట్ల అసహ్యకరమైన భాషను ఉపయోగించే పరిస్థితులు వచ్చాయి. ఇలా జర్నలిజం ముసుగులో కొందరు ప్రెస్‌మీట్‌లు పెట్టినప్పుడు ముందలి వరుసలో ధిక్కారంగా కూర్చుంటారు. మనమేదో లోకువ అయినట్టు, వాళ్లేదే పెత్తనాన్ని చెలాయించడానికి వచ్చినట్లు మన కళ్లలోకి చూస్తుంటారు. ఇంకా నన్ను చూసి నమస్కారం పెడతలేవు. నన్ను చేసి ఇంకా తల వంచుకుంటలేవు అని చూస్తుంటాడు. స్టేజీ దిగిపోయి చెంపలు పగులగొట్టాలని నాకు అనిపిస్తది. కానీ, పరిస్థితులు, హోదా అడ్డం వస్తుంది' అంటూ వ్యాఖ్యానించారు.

**రేవంత్‌కు కౌంటర్..**

ఇక.. అంతకుముందు కూడా సీఎం రేవంత్‌కు రాజగోపాల్ రెడ్డి కౌంటర్ ఇచ్చిన విషయం తెలిసిందే. రాబోయే పదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానన్న రేవంత్ వ్యాఖ్యలపై రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ..'రాబోయే పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి గారు ప్రకటించుకోవడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది. తెలంగాణ కాంగ్రెస్ ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరు' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# చుక్క నీటినీ వదులుకోం: భట్టి



తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర వ్యవధిలోనే కొత్తగా 10.75 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంలు నిర్మించామని తెలిపారు. అన్నదాతల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని చెప్పారు. దాని ఫలితంగానే దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు.

**సీఎం, ఉత్తమ్ వల్లే బనకచర్లకు బ్రేక్**

ఉమ్మడి ఏపీలో సాగునీటి రంగంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఇప్పుడు కూడా రాష్ట్రంపై అవే కుట్రలు జరుగుతున్నాయని భట్టి చెప్పారు. తెలంగాణలో పంటలు ఎండిపోయేలా ఏపీ అక్రమ ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుడుతోందని, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి సమర్థంగా వాదనలు వినిపించడం వల్లే బనకచర్ల ప్రాజెక్టుకు బ్రేక్ పడిందని చెప్పారు. కృష్ణా, గోదావరిపై గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టుల ద్వారానే పంటలకు నీరందుతోందని, బీఆర్ఎస్ హయాంలో ఒక్కటి కూడా పనికొచ్చే ప్రాజెక్టు నిర్మించలేదని విమర్శించారు. రూ.లక్ష కోట్లు వెచ్చించిన కాళేశ్వరంతో ఒక్క ఎకరాకు కూడా నీరందడం లేదన్నారు. నాడు పోలవరం నిర్మిస్తుంటే చోద్యం చూశారని, బనకచర్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నా పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం కృష్ణా, గోదావరి నీటిని సద్వినియోగం చేసుకుంటూ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందించేలా పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్తోందని భట్టి తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రపతితో ప్రధాని, హోంమంత్రి భేటీ

న్యూఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వేర్వేరుగా భేటీ అయ్యారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జరుగుతున్న సమయంలో ఇరువురు నేతలు గంటల వ్యవధిలోనే రాష్ట్రపతితో భేటీ అయ్యారు. అయితే భేటీకి కారణాలు, చర్చించిన అంశాల గురించి వివరాలు బయటికి తెలియలేదు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా.. రాష్ట్రపతిని ఆదివారం కలిశారని రాష్ట్రపతి భవన్ ఎక్స్ ఖాతాలో పేర్కొంది. పార్లమెంట్ సమావేశాలు, ఉపరాష్ట్రపతి ఎన్నిక నేపథ్యంలో జరిగిన ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.

# నేడు కాంగ్రెస్ చలో ఢిల్లీ

నెలకొంది. ఒకవైపు కోర్టు ఆదేశం, మరో వైపు ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేరకుండా ఎన్నికలకు వెళితే ప్రతిపక్షాలకు విమర్శించేందుకు ఆయుధాన్ని అందించినట్లు అవుతుందన్న ఆందోళన పార్టీ నేతల్లో కనిపిస్తున్నది. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో బిల్లు ప్రతిపాదించి అన్ని పార్టీల సహకారంతో ఆమోదించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత బిల్లును గవర్నర్‌కు పంపించడంతో, ఈ బిల్లు విద్య, ఉద్యోగావకాశాల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు సంబంధించింది కాబట్టి కేంద్రానికి పంపించారు. బిసి రిజర్వేషన్లపై కేంద్రం నిర్ణయం తీసుకోకుండా తాత్సారం చేస్తున్నదన్న భావనతో రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్ తేవాలని భావించింది. ఈ మేరకు ముసాయిదా ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపి గవర్నర్‌కు పంపించగా, గవర్నర్ న్యాయ సలహా కోసం పంపించారు. బిసి రిజర్వేషన్ల బిల్లు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండగా, ఆర్డినెన్స్‌కు చట్టపరమైన చిక్కులు ఏమైనా ఎదురవుతాయా? అనే విషయంపై స్పష్టత ఇవ్వాల్సిందిగా ఆ ముసాయిదా ఆర్డినెన్స్‌ను గవర్నర్ కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు పంపించారు. ఇలా బిసిల రిజర్వేషన్లపై జాప్యం జరుగుతున్నదని భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రంపై వత్తిడి తెచ్చేందుకు హస్తిన బాట పట్టారు. బిసిలకు ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలోగా రిజర్వేషన్లు సాధించాలన్న పట్టుదలతో ఉన్నారు.

## మెగా టెక్స్‌టైల్ పార్కుతో

# వేలకోట్ల పెట్టుబడులు

కేంద్రమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 'దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధికంగా ఉపాధి కల్పించేది చేనేత రంగం. దేశ ఆర్థిక వ్యవస్థలో కూడా ఈ రంగం కీలకపాత్ర పోషిస్తోంది. మన చేనేత ఉత్పత్తులు ఎంతో నాణ్యత, నైపుణ్యంతో తయారు చేసినవి. విదేశాల్లోని పలు విమానాశ్రయాలు, ప్రముఖ షాపింగ్ కాంప్లెక్స్‌లలో కూడా మన దేశానికి సంబందించిన, రాష్ట్రానికి సంబందించిన పట్టు చీరలు, చేనేత ఉత్పత్తులు ప్రదర్శిస్తున్నారు. సుమారు 5 కోట్ల మంది ఈ రంగంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. అయితే కొన్ని కారణాల వల్ల చేనేత పరిశ్రమకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఆయా సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి. తెలగాణలో పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, నారాయణపేట కాటన్ చీరలు, సిద్దిపేట గొల్లభామ చీరలు, వరంగల్ తివాచీలకు జీఐ ట్యాగ్ ఉండాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. చేనేత కార్మికులను మరింత ప్రోత్సహించి గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూడాలి. ప్రపంచ మార్కెట్‌లో మరింత విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది. దేశంలో చేనేత పరిశ్రమ జీడీపీలో 2.3 శాతంగా ఉంది. దీనిని 5 శాతం వరకు తీసుకువెళ్ళాలి. ఇందుకు ప్రతి చేనేత కార్మికుడు పట్టుదలతో కృషి చేయాలి. నైపుణ్యం పెంచుకోవాలి. శిక్షణ ఇచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయి. అలా చేస్తే రానున్న రోజుల్లో ప్రపంచ దేశాల్లో ఎక్కడ చూసినా భారతదేశంలో తయారైన ఉత్పత్తులే అందుబాటులో ఉంటాయి..'అని కిషన్‌రెడ్డి చెప్పారు.

**చేనేత దుస్తులు ధరించాలి**

'మన ఉత్పత్తులను బయటి దేశాలలో అమ్మకాలు చేస్తుంటే, కొందరు అక్కడ కొనుగోలు చేసి మన దేశానికి తెచ్చుకుంటున్నారు. అలా కాకుండా స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. వాడే ప్రతి వస్తువు మేడ్ ఇన్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా అన్నట్టు ఉండాలి. ప్రతి కుటుంబం నెలకు వారం రోజులు చేనేత దుస్తులు ధరించాలి..'అని కేంద్రమంత్రి పిలుపునిచ్చారు. పద్మశ్రీ అవార్డు అందుకున్న చింతకింది సుదర్శన్‌ను ఈ సందర్భంగా సత్కరించారు. చేనేత కళాకారులకు సర్టిఫికెట్‌లు అందజేశారు. చేనేత మగ్గాలను, ఉత్పత్తులను తిలకించారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం ప్రత్యేక అధికారి జి.కిషన్‌రావు, నిఫ్ట్ డైరెక్టర్ మాలిని, డాక్టర్ అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లోకేశ్ మాటలు

# పట్టించుకోం: మంత్రి ఉత్తమ్

రాష్ట్రానికి ఉన్న 968 టీఎంసీల నీటి వాటాను సంపూర్ణంగా వినియోగించుకునేలా ప్రాజెక్టులు నిర్మిస్తామని తెలిపారు.

**తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీని పునఃప్రారంభిస్తాం..**

గత ప్రభుత్వం దోపిడీ కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డలో నీరు నిల్వ చేస్తే దిగువన ఉన్న 44 ఊళు ,, భద్రాచలం వరదలో కొట్టుకుపోతాయని జాతీయ డ్యామ్‌ల భద్రత ప్రాధికార సంస్థ నివేదిక అందించిందని చెప్పారు. అందుకే మూడు బ్యారేజీల మరమ్మతులకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రూ. 38 వేల కోట్లతో ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టు కట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. కాళేశ్వరం ఉపయోగంలో లేకపోయినా రికార్డుస్థాయిలో వరి పండిందని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలపై జస్టిస్ ఘోష్ కమిషన్ అందించిన నివేదికను కేబినెట్ ముందు పెడతామని.. దీనిపై అసెంబ్లీ చర్చిస్తామని మంత్రి వెల్లడించారు. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణాన్ని పునఃప్రారంభిస్తామన్నారు. ఇచ్చంపల్లి వద్ద కూడా మరో ప్రాజెక్టు నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం, పెద్దపల్లి ఎమ్మెల్యేలు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, విజయ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వశాంతి కోసం పాదయాత్ర చేపట్టడం అభినందనీయం

## 18వ వీరశైవ లింగాయత్ సమాజం పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు: విశ్వశాంతి కోసం వీరశైవ సమాజం ఆధ్వర్యంలో పటాన్చెరు నుండి బొంతపల్లి వీరభద్ర స్వామి దేవస్థానం వరకు ప్రతి సంవత్సరం పాదయాత్ర చేపట్టడం అభినందనీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు వీరశైవ సమాజం ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణంలోని ఉమామహేశ్వర దేవాలయం నుండి బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయం వరకు చేపట్టిన 18వ మహా పాదయాత్రను ఆదివారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ 12వ శతాబ్దంలో అభ్యుదయ సమాజం కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా బసవేశ్వరుడి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. 18 సంవత్సరాలుగా ఏకధాటిగా పాదయాత్ర చేపట్టడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలోని వీరశైవుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, సమాజం ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## పోచమ్మ తల్లి మరియు నల్ల పోచమ్మ తల్లి బోనాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ ఆగష్టు 3(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోనీ ఇందిరా నాగర్ పోచమ్మ తల్లి మరియు రాజీవ్ గాంధీ నగర్ లోని నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాస బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన బోనాల వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు .. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.... ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు రంగనాయప్రసాద్, ఆలయ కమిటీ చైర్మన్ సలీం, తాజా మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, గాజుల సుజాత, బాలాజీ నాయక్ సుధాకర్, కో–ఆప్షన్ సభ్యులు జ్యోతి సతీష్, బీఅర్ఎస్ జెనరల్ సెక్రటరీ దూసుకంటి వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ, బౌరంపేట్ ప్యాక్ డైరెక్టర్ జీతయ్య, నిజాంపేట యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ మరియు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..





## ఉప్పలమ్మ తోట్టేలో కార్యక్రమం ఘణం.. పోతరాజుల నృత్యాలతో అమ్మవారి తొట్టెల ఊరేగింపు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– భువనగిరి పట్టణ%శీ% లోని స్థానిక ఆర్బినగర్ లో ఉప్పలమ్మ తోట్టేలా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పీసీసీ డెలిగేట్ తంగ్గెళ్లపల్లి రవి కుమార్ ముఖ్య అతిగా పాల్గోన్నారు. ఈ సందర్బంగా వారు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులు భువనగిరి ప్రజలు పై ఉండాలని ఆయన అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం పీసీసీ డెలిగేట్ తంగ్గెళ్లపల్లి రవి కుమార్ పోతరాజుల నృత్యాలలో ఆయన పాల్గొని వారి అడుగులో అడుగు వేసి నృత్యంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ఎండీ అజీమ్, కాలనీవాసులు తదితరులు పాల్గోన్నారు.



భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీలో బోనాల పండుగ సందర్భంగా మహిళలు మంచిగా ముస్తాబై బోనాల అలంకరణతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. – భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)




## దేశంలోనే అతిపెద్ద బ్రాండెడ్ లైవ్ ఐపీ అయిన హౌస్ ఆఫ్ మెక్ డోవెల్స్ సోడా యారీ జామ్

ఈ ఫ్రెండ్ షిప్ డే సందర్భంగా, హౌస్ ఆఫ్ మెక్ డోవెల్స్ సోడా యారీని ఆకాశమే హద్దుగా కొత్త వేదికపై కొత్త ఎత్తులకు తీసుకెళ్తోంది. భారతదేశపు అతిపెద్ద బ్రాండెడ్ లైవ్ ఐపిగా, ట్రైబ్వైబ్ ఎంటర్టైన్మెంట్ తయారు చేసి, ప్రమోట్ చేసిన యారీ జామ్, 36,000 అడుగుల ఎత్తులో మొట్టమొదటి జామ్ తో ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని గుర్తించింది. ఇక్కడ కింగ్ మరియు కర్మ కలిసి ఒక విమానాన్ని స్నేహం యొక్క మరపురాని క్షణంగా మార్చారు. ఇంకా చెప్పాలంటే, హౌస్ ఆఫ్ మెక్ డోవెల్ యొక్క సోడా ఎల్లప్పుడూ యారీని ప్రోత్సహించింది – ఇది కేవలం పనిలా మాత్రమే కాదు, ఒక భావోద్వేగంతో ఉంటుంది. యారీ జామ్ యొక్క ప్రతి ఎడిషన్ తో, ఈ బ్రాండ్ ప్రతి ఒక్కరినీ కలిపే దాని ద్వారా స్నేహంలో ఉండే నిజమైన సంబంధాలను సంగీతంతో సెలెబ్రేట్ చేసుకోవడానికి తన నిబద్ధతను బలోపేతం చేస్తుంది. డియాజియో ఇండియా వైస్ ప్రెసిడెంట్ మరియు పోర్ట్ఫోలియో హెడ్ (మార్కెటింగ్) వరుణ్ కూరిచ్, ట్రైబ్ వైబ్ ఎంటర్టైన్మెంట్ ఫౌండర్ మరియు సిఇఒ శోభన్ షా ఈ చొరవ గురించి మాట్లాడుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## దళిత రత్న అవార్డులు ప్రధానం

శేరిలింగంపల్లి, ఆగస్టు 3(వాయిస్ టుడే): హైదర్ నగర్ యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఏర్పుల శ్రవణ్ కుమార్, ఐసిఐసిఐ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్స్ ఇన్చార్జి బేగరి నరసింహ లకు దళితరత్న అవార్డులను వారు ఆదివారం అందుకున్నారు.తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా ఈ అవార్డులను వారికి అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఇటుక రాజు మాదిగ మాట్లాడుతూ ఏర్పుల శ్రవణ్ బేగరి నరసింహులు ఉద్యోగం చేస్తూ తమ వంతు సామాజిక బాధ్యతగా తన తోటి సమాజానికి ఎంతో కొంత సహాయం చేయాలని సంకల్పంతో తాము అనుభవించిన కష్టాలు బాధలు ఇతరులు పడకూడదన్న ఉద్దేశంతో వారు చేస్తున్న ఉద్యోగంతో పాటు వారి సామాజిక వర్గానికి ఎల్లవేళలా తమకు తోచిన సహాయని చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ మేరకు వారి సామాజిక సేవను గుర్తించి దళిత రత్న అవార్డులను వారికి అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నపారి చంద్రశేఖర్ కుసుమ భోగరాజు కల్వగురి శ్రీనివాస్ కొండూరి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రపురం : బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శ్రావణ మాసం పురస్కరించుకొని భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో గల పోచమ్మ మరియు ఎల్లమ్మ బోనాల ఉత్సవాల కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఐలేష్, నర్సింహ, రవీందర్ రెడ్డి, సామ్యూల్ వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## చర్మ సంబంధిత మరియు ఆర్తో సంబంధిత సమస్యల కొరకు అనాహా డేర్మీ మరియు ఆర్తో క్లినిక్

నాచారం జూలై03(వాయిస్ టుడే): నాచారం ప్రధాన రహదారిపై అనాహా డేర్మీ మరియు ఆర్తో క్లినిక్ ను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. హాస్పిటల్ ఏర్పాటు డ్యూయల్ బోర్డ్ సర్టిఫైడ్ డెర్మటాలజిస్ట్ డాక్టర్ సుష్మ సుకృతి మరియు డాక్టర్ డి. ప్రదీప్ వర్మ లకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాచారంలో ఈ క్లినిక్ ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకమన్నారు. పేద పేషెంట్లు వస్తే వారికి వీలైనంత తక్కువ ఖర్చులో వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుష్మా సుకృతి ఎస్ ఎమ్బీబీఎస్, MD-DVL (ఉస్మానియా), DNB.డ్యూయల్ బోర్డ్ సర్టిఫైడ్ డెర్మటాలజిస్ట్ సేవలు: మొటిమలు, జుట్టు రాలడం, సోరియాసిస్, పిల్లల చర్మ సమస్యలు, కాస్మెటిక్ విధానాలు, లేజర్లు డాక్టర్ డి ప్రదీప్ వర్మ MBBS, .సామల రఘు ప్రసాద్ , డా.సామల రంగ, మరియు శ్రీలత, బిఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, కాలేరు జై నవీన్, కట్ట బుచ్చన్న గౌడ్, విటల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## నిజాంపేట్, దేవభూమి నగర్, సూరారం అరవై గజాలు, షిరిడిహిల్స్ కాలనీవాసులు డ్రైనేజీ, రోడ్లు సమస్యలపై వినతిపత్రం

కుత్బుల్లాపూర్ ఆగష్టు 3(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి ఈ రోజు శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవిని దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అర్చకుల మధ్య అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎచ్ఏఎల్ కార్తికేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,ఎండమూరి ఎం గ్రీనరీ వెల్ఫేర్ అసోసియేషన్,నిజాంపేట్, దేవభూమి నగర్, సూరారం అరవై గజాలు, షిరిడిహిల్స్ కాలనీవాసులు వారి కాలనిలో గత కొన్ని సంవత్సరాల నుండి నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గం ప్రజల నుండి వచ్చిన పలు ఆహ్వానాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధికి ప్రతినిత్యం పనిచేస్తానని, ప్రజలకు సేవ చెయ్యడం నా కర్తవ్యం అన్నారు..

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు,అభిమానులు,భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి వారి కృపా కటాక్షాలు ప్రజలు అందరిపై ఉండాలి : మాజీ డిప్యూటీ మేయర్



కుత్బుల్లాపూర్ ఆగష్టు 3(వాయిస్ టుడే) : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ లో వివిధ దేవాలయ లో నిర్వహించిన భోనాల వేడుకలకు నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు గాజుల సుజాత, రవి కిరణ్, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, యువ నాయకులు ఆనంద్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అతిధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల మధుసూదన్, పూజారి, కాదరయ్య,సలీం, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గండిమైసమ్మలో ఆర్ కె ఎంటర్ప్రైసెస్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ ఆగష్టు 3 (వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గండిమైసమ్మ లో సింగులూరి రాంబాబు ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి ముఖ్యతిథిగా హాజరై ఆర్ కె ఎంటర్ప్రైసెస్ ను ప్రారంభించారు. అనంతరం ఆర్ కె ఎంటర్ప్రైసెస్ యాజమాన్యన్ని శాలువాతో సత్కారించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగూలూరి రాంబాబు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, కొంపల్లి పట్టణ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సాధనందం, యాదిరెడ్డి, ముత్యం రెడ్డి కోటేశ్వరరావు, ఇబ్రహీం ప్రసాద్ రెడ్డి, బాలరాజ్ యాదవ్ పాటు తదితరులు పాల్గొన్నారు..

వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం, 4 ఆగస్టు 2025



## పటాన్‌చెరులో వీరశైవ లింగాయత్ మహా పాదయాత్రలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని, వీరశైవ లింగాయత్ పాదయాత్ర కమిటీ పటాన్‌చెరు ఆధ్వర్యంలో 18వ మహా పాదయాత్ర ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ యాత్ర పటాన్‌చెరు జేపీ కాలనీలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నుండి బొంతపల్లిలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం వరకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొని, శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా ఈ మహా పాదయాత్రను నిర్విరామంగా నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న కమిటీకి అభినందనలు తెలిపారు. ఇది వీరశైవ లింగాయత్ సోదరుల ఐక్యత, భక్తి మరియు ఆధ్యాత్మికతకు ప్రతీక. భవిష్యత్తులో ఈ యాత్ర మరింత విస్తృత స్థాయిలో జరగేందుకు మా తరఫున పూర్తి సహకారం అందిస్తాం, అని పేర్కొన్నారు.



## వీరశైవ లింగాయత్ కమిటీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన 18వ మహా పాదయాత్రలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : శ్రావణ మాసం పురస్కరించుకొని, పటాన్‌చెరు పట్టణంలోని జెపి కాలనీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నుండి బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం వరకు వీరశైవ లింగాయత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ మహా పాదయాత్ర ఘనంగా ప్రారంభమైంది. ఈ పాదయాత్రలో భాగంగా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ వద్ద పాదయాత్ర బృందాన్ని ఆత్మీయంగా కలిసి, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాదయాత్రలో పాల్గొన్నారు. భక్తి, ఆధ్యాత్మికత మరియు సమాజ సేవకు మార్గదర్శకంగా నిలిచే ఈ పాదయాత్రలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## ఓబీసీ మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన కాట శ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ ఈ నెల ఆగస్టు 7, 2025 న గోవాలోని శ్యాంప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓబీసీల హక్కుల పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు అవగాహన కలిగించే వేదికలుగా నిలుస్తాయన్నారు.



## ఘనంగా స్నేహితుల దినోత్సవం

మేడ్చల్ ప్రతినిధి ( వాయిస్ టుడే ) ఆగస్టు 3 ః స్నేహితుల దినోత్సవం కార్యక్రమాన్ని తోటి స్నేహితులందరితో కలసి పండుగ ఉత్సవంలా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కాశీం అన్నారు తన తోటి సోదరుల అందరితో కలిసి ఆయన వాటర్ ప్లాంట్ వద్ద కేక్ కట్ చేసి మిత్రులందరికీ స్వీట్లు తినిపించి అందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా జీవితంలో స్నేహాన్ని మించిన అరుదైన సంపద మరొకటి ఉండదని అమ్మా నాన్నలతో చెప్పుకోలేని రహస్య విషయాలు కూడా మిత్రులతో పంచుకునే సందర్భాలు జీవితంలో ఎన్నో ఉంటాయని స్నేహమే జీవితం స్నేహమే శాశ్వతం అన్నట్లుగా కలిసి మెలిసి స్నేహితులతో జీవించే భాగ్యాన్ని ఆ భగవంతుడు అందరికీ ఇవ్వాలని జవహర్ నగర్ కార్పొరేషన్ సోదరులందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు జిట్ట శ్రీనివాస్ రెడ్డి పిన్నోజు సుధాకర్ చారి ఎల్ల స్వామి జలంధర్ పాము భాస్కర్ సంతోష్ కార్పెంటర్ సంతోష్ సత్యం తదితరులు పాల్గొన్నారు

# బసవేశ్వరుడీ బోధనలు అనుసరణీయం

**ఆ మహనీయుడు చూపిన సన్మార్గంలో నడుస్తున్న వీర శైవులు..**

**వీరశైవుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం..**

**లింగాయత్ లను బీసీలోకి మార్చింది కాంగ్రెస్...**

**విశ్వశాంతి కోసం 18వ సారి పాదయాత్ర చేపట్టడం అభినందనీయం : నీలం మధు ముదిరాజ్..**



మహాత్మ బసవేశ్వరుడి బోధనలు అనుసరణీయమని ఆ మహాత్ముడు చూపిన సన్మార్గంలో వీరశైవులు పయనిస్తూ లోక కళ్యాణం కోసం చేస్తున్న కృషి ప్రశంసనీయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.

ఆదివారం పటాన్ చెరు వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో విశ్వశాంతి కోసం పటాన్ చెరు ఉమామహేశ్వర దేవాలయం నుంచి బొంతపల్లి వీరభద్రస్వామి దేవాలయానికి నిర్వహిస్తున్న పాదయాత్రకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వశాంతికి వీరశైవ లింగాయత్ లు గత 18 సంవత్సరాలుగా పాదయాత్రను చేపట్టడం అభినందనీయమన్నారు. సమాజంలో కుల, వర్ణ, లింగ వివక్షతను వ్యతిరేకించి సమ సమాజం కోసం పోరాడిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వరునీ అడుగుజాడలలో నడుస్తూ ఆయన బోధించిన ప్రవచనాలను పాటిస్తూ వీరశైవ లింగాయత్ లు సమ సమాజ స్థాపనకు కృషి చేస్తున్నారని కొనియాడారు. సమాజ హితం కోసం పాటుపడే వీర శైవ లింగాయత్ లకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వీరశైవ లింగాయత్ ల అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే లింగాయత్ లను ఓసీ నుంచి బీసీ లకు మార్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో లింగాయత్ ల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ సమాజ్ నాయకులు,పటాన్చెరువు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, %×చీఖజ% జిల్లా ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, నాయకులు జలిగారి ఎట్టయ్య, పట్లోళ్ల ఆదిత్య రెడ్డి, రవి, దేవరాజ్, సాయి, అశోక్, ప్రవీణ్, అనిల్, భక్తులు తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా 'పల్లె లక్ష్మణ్ రావు గౌడ్' జన్మదిన వేడుకలు

బషీర్ బాగ్ : ఆగస్టు 03 ( వాయిస్ టుడే ): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ గౌడ్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పారీ ప్రధాన కార్యదర్శి, గౌడ్ హాస్టల్ మాజీ అధ్యక్షుడు, న్యూ క్లబ్ మాజీ అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్ జన్మదిన వేడుకలు హైదరాబాద్ లోని మల్కాజిగిరి లోని ఎస్సెస్కె హాల్ లో అభిమానుల కోలాహలం మధ్య ఆదివారం ఘనంగా జరిగాయి. గౌడ్ సంఘం నాయకులు, న్యూ క్లబ్ సభ్యులు భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేపించి శాలివాలు కప్పి పూలే బొకేలు అందించి సన్మానించారు. ఈ సందర్బంగా పల్లె లక్ష్మణ్ రావు గౌడ్ మాట్లాడుతూ పదవులతో సంబంధం లేకుండా తన సామాజిక సేవ కొనసాగుతుందన్నారు. ఎంతో మంది పేద విద్యార్థులను చదివించానని చెప్పారు. గౌడ్ హాస్టల్ కి 4 పర్యాయాలు, న్యూ క్లబ్ కి 4 పర్యాయాలు అధ్యక్షుడిగా సేవలు అందించినట్లు తెలిపారు. తన హయాంలో సంస్థల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసినట్లు చెప్పారు. తాను పుట్టిన జాతి అభివృద్ధితోపాటు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడతానని చెప్పారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ఆత్మీయులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ క్లబ్ ముఖ్యులు ప్రశాంత్, ప్రేమ్, మాణిక్ రావు, ప్రవీణ్, సుందర్, నగేష్, నాగేందర్, తెలంగాణ గౌడ్ సంఘం ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, ఉపాధ్యక్షుడు బద్దం ధనుంజయ్ గౌడ్, కార్యదర్శి డా. నోముల సిద్దూ గౌడ్, నాయకులు భీష్మ గౌడ్, నరేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాములు గౌడ్, దేవేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మహేందర్ గౌడ్, యాశీల్ గౌడ్, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సిటీ కాలేజీలో సంస్కృత దినోత్సవ ముగింపు వేడుకలను

హైదరాబాద్ : ఆగస్టు 03బీ( వాయిస్ టూ డే): సంస్కృత దినోత్సవ ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ సిటీ కాలేజీలోజరిగిన కార్యక్రమానికి దోర్బల ప్రభాకరశర్మ, ప్రొ. బాలభాస్కర్, డా. విప్లవదత్ శుక్లా, డా. శాంతి తదితరులు హాజరయ్యారు. సంస్కృత దినోత్సవ సప్తాహంలో భాగంగా విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించారు. సంస్కృత భాష పట్ల విద్యార్థులను కార్యోన్ముకులను చేయాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని ప్రభాకరశర్మ అన్నారు. సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ బాల భాస్కర్, డా. అనసూయ ప్రసన్నలక్ష్మి, శివ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## చిల్కానగర్ డివిజన్ లో 1 కోటి 7 లక్షల 50 వేలతో అభివృద్ధి పనుల శంకుస్థాపన

**:- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్**

**అభివృద్ధిలో నంబర్వన్ చిల్కానగర్ డివిజన్..ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ బన్నాల**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- చిల్కానగర్ డివిజన్ లోని పలు కాలనీలో బస్తీల్లో 1 కోటి 7 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ లతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కళ్యాణ్ పూరి లోని ఇందిరా నగర్, జాహిద్ నగర్ లో మరియు బీరప్ప గడ్డలో భూగర్భ డ్రైనేజీ పనులు,ఈస్ట్ కళ్యాణపురిలో బ్యాలెన్స్ కమ్యూనిటీ హాల్‌లి వర్క్ పనులకు,రాఘవేంద్ర నగర్ కాలనీలో,చిల్కానగర్ బొడ్రాయి వెనకాల వీధిలో సిసి రోడ్ల పనులు, చిలుకానగర్ మరాలా మైసమ్మ ఆలయం వద్ద స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో దశలవారీగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అహర్నిశలు ప్రజలలో ఉంటూ ప్రజలతో మమేకమై బస్తీలలో కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు అహర్నిశలు కృషి చేస్తున్నారని వారిని అభినందిస్తున్నానని కొనియాడారు.

అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో గత నాలుగున్నర సంవత్సరాలలో సుమారు 98 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నుండి చిల్కానగర్ డివిజన్ కి ఎనలేని నిధులు వస్తున్నాయని, చిలుక నగర్ డివిజన్ పట్ల వారు ప్రత్యేక చొరవ చూపుతున్నందుకు వారికి అభినందనలు తెలుపుతున్నామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాలనీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున బస్తివాసులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై సీఎం వ్యాఖ్యలు తీవ్ర ఆక్షేపణీయం

**- వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- జర్నలిస్టుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆక్షేపణీయం,అభ్యంతరకరమైనవని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) పేర్కొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండి పాత్రికేయుల పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులను పదే పదే తిట్టడం, అవమాన పర్చటం ఆయన హోదాకు తగనిదని,అసహనంతో అహంకారపూరిత మాటలతో జర్నలిస్టులను బెదిరించడం భావ్యం కాదని అన్నారు. అ ఆ లు రాని వాడు పాత్రికేయుడు ఎలా అవుతారని, అలాంటి జర్నలిస్టులు సీఎం ప్రెస్ మీట్లకు ఎలా వెళతారని, జర్నలిస్టులను లాగి చెంప మీద కొట్టడానికి వాళ్ళేమైనా సీఎం గుమస్తాలా?అని వారు ప్రశ్నించారు. సోషల్ మీడియా, యూటూబ్ చానళ్ళ వల్ల ఇవాళ జర్నలిస్టుల సంఖ్య పెరిగిందని, ప్రజలు, పాత్రికేయులు ప్రభుత్వాలను ప్రశ్నించే పరిస్థితులు పెరిగాయని, అంత మాత్రాన అధికారంలో ఉన్న పాలకులు అసహనంతో ఊగిపోతే ఎలా అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఒకరిద్దరు జర్నలిస్టులను దృష్టిలో పెట్టుకుని పదేపదే మొత్తం జర్నలిస్టులను ఉద్దేశించి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని వారన్నారు. జర్నలిస్టుల పట్ల ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన ఏడాదిన్నరలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ఒక్క పథకం తీసుకురాకపోగా, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని అన్నారు. తరుచూ మీడియా మీద విమర్శలు చేయడం,జర్నలిస్టులను తిట్టడం మాత్రం పెద్ద ఎత్తున చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి స్థాయి సమావేశాలకు మీడియా పాసులు ఉన్న జర్నలిస్టులే వెలుతుంటారు.

ఇప్పటికే ముఖ్యమంత్రి బహిరంగ సభలకు సైతం అక్రెడిటేషన్ కార్డు ఉన్నప్పటికీ, రక రకాల కారణాలతో కొందరికే అనుమతి ఇస్తున్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో మీడియా పట్ల తనకున్న అభ్యంతరాలను'చట్టం' రూపంలో చేయాలే కానీ అనవసరంగా జర్నలిస్టులను తిడుతూ సమాజంలో చులకన చేయడం సరైంది కాదని కోరారు. నిజంగా సీనియర్ జర్నలిస్టుల పట్ల ముఖ్యమంత్రి కి గౌరవం ఉంటే, పక్క రాష్ట్రం కర్ణాటక లో కాంగ్రెస్ ప్రభుత్వం సీనియర్ జర్నలిస్టులకు అమలు చేస్తున్న పెన్షన్ విధానాన్ని తెలంగాణ లో అమలు చేయాలని, అదేవిధంగా జర్నలిస్టులకు ఇల్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.సమాచార శాఖ ఎంప్యానెల్ మెంట్ కూడా ఒక క్యాలెండర్ ప్రకారం కాకుండా, తమకు నచ్చిన వారికి చేస్తున్నారని, చిన్న పత్రిక లకు ప్రభుత్వం జారీ చేసిన ప్రకటనల బిల్లులు పెండింగ్ లో ఉన్నా పట్టించుకునే నాథుడే లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

# మున్నూరుకాపు సామాజికవర్గాన్ని రాజకీయ నేతలు ఓటు బ్యాంకుగా మలుచుకుంటున్నారు




## మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు పటేల్ యూత్ ఫోర్స్ వ్యవస్థాపకులు కొత్త లక్ష్మణ్ పటేల్

### యూత్ ఫోర్స్ కన్వీనర్ల సమావేశం, ఐటీ, నాన్ ఐటీ ఉద్యోగ మేళా.....

### పటేల్ మ్యాట్రిమోని వెబ్సైట్ ఆవిష్కరణ...

హైదరాబాద్, ఆగష్టు3(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో కొందరు కులాలను రాజకీయ నేతలు ఓటు బ్యాంకుగా వినియోగించుకుంటున్నారు. తప్ప వారి సంక్షేమానికి పాటుపడడం లేదని తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు పటేల్ యూత్ ఫోర్ వ్యవస్థాపకులు కొత్ల లక్ష్మణ్ పటేల్ అన్నారు. మున్నూరుకాపు పటేల్ యూత్ ఫోర్స్ కన్వీనర్ల సమావేశం, ఐటీ, నాన్ ఐటీ ఉద్యోగ మేళా ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జరిగింది. ఈ సందర్భంగా కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గంలో అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపులను ఇప్పటికే ప్రభుత్వం అన్యాయం చేసిందని, రాజకీయంగా బలంగా లేని కారణంగానే ఇలాంటి పరిస్థితులు నెలకొంటాయన్నారు. మున్నూరు కాపుల సుధీర్ఘ డిమాండ్ అయిన బాలబాలికల హాస్టల్, పటేల్ గెజిట్ కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కేంద్ర మంత్రి బండి సంజయ్ కు వినతి పత్రాలు సమర్పించామని, కనీసం రిప్లై ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికలప్పుడే వారికి కులాలు గుర్తుకు వస్తాయని, పదవి చేపట్టిన తర్వాత అదే సామాజికవర్గాన్ని చిన్నచూపు చూడడం పరిపాటిగా మారిందన్నారు. మున్నూరు కాపు జనాభా తగ్గించిన ప్రభుత్వాన్ని అదే సామాజికవర్గంలో ఉన్న ప్రజాప్రతి నిధులు ఎందుకు ప్రశ్నించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయి నుంచి యువతను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, త్వరలోనే మున్నూరుకాపు యువతకు కరీంనగర్ వేదికగా రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. స్థానిక ఎన్నికల్లో యువతను ప్రోత్సహిస్తామన్నారు. ప్రభుత్వంతో కొట్లాడైనా బాలబాలిక హాస్టల్, పటేల్ గెజిట్ సాదించుకుంటామని, పాలకులు పట్టించుకోకుంటే కరీంనగర్ నడిబొడ్డున లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. అనంతరం ప్రముఖ వైద్యులు, తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ జేఎన్ వెంకట్ మాట్లాడుతూ యువత తలుచుకుంటే ఏదైనా సాదించవచ్చని, మున్నూరుకాపు యూత్ ఫోర్స్ ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో ముందుడాలని సూచించారు. అనంతరం మున్నూరుకాపు యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన మ్యాట్రిమోని వెబ్సైట్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి పద్మ పటేల్, తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం హైదరాబాద్, మేడ్చల్, జగిత్యాల జిల్లాల అధ్యక్షులు పగడాల అరుణ్ కుమార్, వెంకట్ దాదె, వంగాల రమేష్ పటేల్, మున్నూరుకాపు యూత్ ఫోర్స్ కన్వీనర్లు అఖిల్ పటేల్, సాయిచరణ్ పటేల్, ప్రణవ్ పటేల్, ప్రేమ్ పటేల్, రాము, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






## కంటోన్మెంట్‌లో ఘనంగా తీరంగా యాత్రను నిర్వహించిన జే రామకృష్ణ

కంటోన్మెంట్: ఆగస్టు 3 (వాయిస్ టుడే ప్రతినిధి) : సికింద్రాబాద్ కంటోన్మెంట్ వార్డు 5 లో కంటోన్మెంట్ మాజీ బోర్డు మెంబర్ జన్యావుల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా యాత్ర ఘనంగా నిర్వహించారు. వార్డు 5 సంజీవయ్య నగర్ పార్క్ నుండి మొదలైన యాత్ర వీకర్స్ సెక్షన్, సంజీవయ్య నగర్, మహాత్మాగాంధీ నగర్, వాల్మీకి నగర్, వాల్మీకి సమాజ్, సెకండ్ లక్ష్మీనగర్ గుండా ఈ యాత్రను కొనసాగించారు. అనేక వర్గాల ప్రజలు, బిజెపి నాయకులు, యువతీ యువకులు, మహిళలు స్వచ్ఛందంగా యాత్రలో పాల్గొన్నారు.

యువకులకులంతా జాతీయజెండా చేతబూని దారిపొడవునా " భారత్ మాతా కి జై " "వందే మాతరం" " డ్రగ్స్ మానండి జీవితాలను ప్రేమించండి" అంటూ నినాదాలు చేస్తూ ఉప్పొంగిన ఉత్సాహంతో ముందుకు కదిలారు. ఈ సందర్భంగా జన్యావుల రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలలో దేశభక్తి, జాతీయభవం, దేశం పట్ల గౌరవం పెంచేందుకు, డ్రగ్స్ నిర్మూలన పట్ల అవగాహన కల్పించేందుకు తిరంగా యాత్ర చేపట్టామని అన్నారు. ప్రస్తుత కాలంలో డ్రగ్స్ మహమ్మారి యువతను చిత్తు చేస్తుందని, యువత మత్తు పదార్థాల పట్ల ఆకర్షితులై విలువైన జీవితాలను కోల్పోతున్నారని వాటిపట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరం తీసుకోవాలని, సమసమాజ నిర్మాణంలో ప్రతీ ఒక్కరం భాగమవ్వాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతీ నెల చివరి ఆదివారం రోజున తీరంగా యాత్ర నిర్వహిస్తామని, ఇదే స్పూర్తితో కంటోన్మెంట్ నియోజక వర్గంలో యాత్ర చేపడతామని అన్నారు. కార్యక్రమంలో మల్కాజ్ గిరి బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ జెవి నర్సింగ్ రావు, కంటోన్మెంట్ అసెంబ్లీ కన్వీనర్ విజయనంద్, కో కన్వీనర్ సతీష్, వార్డు అధ్యక్షులు సంతోష్, సచిన్, శ్రవణ్, రాకేష్, బిజెపి నాయకులు టోపీ శంకర్, కిరణ్, శంకర్, విజయ్, భూమయ్య, కోటేశ్వర్, వీరేష్, మహేష్, నరేందర్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కొండల్ రెడ్డి

చేవెళ్ల... ఆగస్టు 3(వాయిస్ టుడే) శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో నూతన (హెచ్ పి)పెట్రోల్ బంక్ పూజా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డి తో కలసి ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మార్కెట్ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి , దేవుళ్ళ నాయక్, కృష్ణమోహన్, పాండురంగ రెడ్డి,చంద్రమౌళి,ప్రకాష్ గుప్తా, వెంకట్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, దయాకర్, మహిపాల్ యాదవ్,ప్రశాంత్, భాస్కర్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...



## నూతన హాస్పిటల్‌ను ప్రారంభించిన భీమ్ భరత్

చేవెళ్ల.. ఆగష్టు 3(వాయిస్ టుడే) షాభాద్ మండలం నాగర్ గూడ వద్ద శ్రీ లక్ష్మీ నరసింహ హాస్పిటల్ ను ప్రారంభించిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ....మరియు వీరితో పాల్గొన్న టీ పి సి సి కార్యదర్శులు రామ్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య , నర్సింలు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరామ్ రెడ్డి , సేవలాల్ చేవెళ్ళ అసెంబ్లీ ప్రెసిడెంట్ తొంట రామ్ చందర్, బందయ్య చలం పంతులు బాస నరసింహులు కృష్ణ తల మాణిక్యం గౌడ్ బాల్రాజ్ ఈదుల సుధాకర్ గౌడ్ బందయ్య తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .





## న్యాయవాదులకు రూ.20 లక్షల గ్రూప్ పర్సనల్ ఆక్సిడెంట్ పాలసీ ఆమోదిస్తూ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవ తీర్మానం

హైదరాబాద్, ఆగష్టు: 3(వాయిస్ టుడే): హైదరాబాద్ న్యాయవాదుల పరస్పర సహాయక సహకార సంఘం 26వ సర్వసభ్య సమావేశం ఆదివారం సిటీ సివిల్ కోర్టు లో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి పిల్లారిశెట్టి శ్రీనాథ్ అధ్యక్షత వహించగా కార్యదర్శి తడకంటి శ్రీధర్ సహకార సంఘం నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాద సభ్యుల మృతికి సంతాప సూచకంగా సర్వసభ్య సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం గత సమావేశపు తీర్మానాలను సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అదేవిధంగా న్యాయవాదుల గ్రూప్ పర్సనల్ ఇన్సూరెన్స్ రూ.15 లక్షల నుండి 20 లక్షలకు పెంచుతూ తీర్మానించింది. న్యాయవాదులకు సెమినార్లు సుప్రీంకోర్టు జడ్జిలు, న్యాయ కోవిదులచే లెక్చర్లు, సింపోసియంలు, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, షేర్లపై 7.1 ఇంట్రెస్ట్ అందరూ షేర్వోల్డర్లకు ఇవ్వాలని, అదేవిధంగా ఆడిటర్ రెమ్యూనరేషన్ పెంచాలని, 2025-26 సంవత్సరానికి రివైజ్డ్ బడ్జెట్ను ఆమోదించి, 2023- 24 అప్రూవ్డ్ ఆడిటర్ అన్యువల్ రిపోర్ట్ ను ఆమోదించాలని పలు తీర్మానాలను సుదీర్ఘంగా చర్చించిన అనంతరం వాటిని సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మానం చేసింది.. ఈ సమావేశంలో డైరెక్టర్, సునీల్, ఫౌండర్ డైరెక్టర్లు మర్రి దుష్యంత్ రెడ్డి, భూరం శంకర్, డి రామ్ రెడ్డి, ఎం రాజేందర్ రెడ్డి, కొండూరు వినోద్ కుమార్, జలకం కిషోర్, కృష్ణ బాబు, సాహిత్య కుమార్, అమరనాథ్, మహేష్ అగర్వాల్, బాలకృష్ణ,, సాయిబాబు, చంద్రమోహన్ , మణికొండ వెంకటేశ్వర్, అబ్దుల్ ఖదీర్, సముద్రాల రమేష్, బర్మా చక్రపాణి, వై కృష్ణమూర్తి, పట్నం చంద్రశేఖర్, తోట జస్వంత్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించిన మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్

జూబ్లీహిల్స్ 3 ఆగస్ట్ (వాయిస్ టుడే ) రహమత్ నగర్ డివిజన్లో ఎస్.పి.ఆర్.హిల్స్ లోని రెండు బొమ్మల వద్ద దశాబ్దాల కాలం నుండి కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్నటువంటి నిఖార్సైన సీనియర్ కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలందరని ఛాయ్ పే చర్చా అనే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంజన్ కుమార్ యాదవ్ (సికింద్రాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు)లి కార్యకర్తలందరితో మాట- ముచ్చట కలిపి కార్యకర్తల మంచి చెడులను కనుక్కున్నారు... గత కొన్ని రోజులుగా జూబ్లీహిల్స్ నియోజక వర్గంలోని రహమత్ నగర్ డివిజన్లో ఇన్చార్జిలు, మినిస్టర్లు, ఛైర్మన్లు, రహమత్ నగర్ డివిజన్లో పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సమావేశాలను బి.ఆర్.ఎస్. నుండి కాంగ్రెస్లో చేరినటువంటి వారితోనే నిర్వహిస్తూ కనీసం దశాబ్దాల కాలం నుండి పార్టీకి పనిచేసినటువంటి సీనియర్ నాయకులను కార్యకర్తలను సంప్రదించకుండా సమావేశాలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి నాయకుల వైఖరిని గమనించినటువంటి అంజన్ కుమార్ యాదవ్ రహే మత్ నగర్ డివిజన్లో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలను నాయ కులను కలిసి మీకు అండగా నేనున్నాను ఏళ్ల తరబడి పార్టీకి పనిచేసిన వాళ్లను పక్కనపెట్టి నిన్న మొన్న పార్టీలో చేరిన వాళ్లతో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు, మినిస్టర్లు బూత్ కమిటీ సమావేశాలు ఇతర కార్యక్రమాలు నిర్వహించడం చాలా బాధాకరం. ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి కార్యకర్తలందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటానని, నిన్న మొన్న పార్టీలో చేరిన వారు, అర్హత లేని వారు కూడా ఇష్టానుసారంగా అభ్యర్థిని నేనంటే నేనని పలు సోషల్ మీడియా మాధ్యమాలలో ప్రచారాలను చేసుకుంటు,పార్టీ నియమ నిబంధనలను



తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, వారు పద్ధతి మార్చుకోవాలని అంజన్ కుమార్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఎవరిని అభ్యర్థిగా నియమిస్తే వారికి మనమందరం కలిసి సమిష్టిగా పనిచేసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కార్యకర్తలందరికీ అంజన్ కుమార్ యాదవ్ గ హితోపదేశం చేశారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తనకు మూడు దశాబ్దాల నుండి తెలుసని డివిజన్లో పాత కాంగ్రెస్ నాయకులు ఎవరు కొత్తగా పార్టీలో చేరి డ్రామాలు చేసేవారు ఎవరు అనేది తనకు క్లుప్తంగా తెలుసని, ఏళ్లతరబడి నిజాయితీగా పార్టీకి సేవలు అందించిన నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ పదవులను త్వరలోనే అందజేసి కార్యకర్తలనుగౌరవించుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండపల్లి భవాని శంకర్ (కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ రహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి),లియడవల్లి వెంకటస్వామి (NSUI రాష్ట్ర అధ్యక్షులు),లిగ్యార నాగరాజు (డివిజన్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి) సాయి సూరజ్ (యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జూబ్లీహిల్స్), ఎస్.శివ (డివిజన్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు), సువర్ణమ్మ మహిళా కాంగ్రెస్ నాయకురాలు, యాదయ్య పాషా ,అరుణ్ గౌడ్ , శ్రావణ్ గౌడ్, లిబెన్వర్,సుందర్ రాజు, ఏసుదాసు మార్టిన్ ,సతీష్, లిబాబా,విజయ్‌లి వెంకటేష్ ,దిలీప్ , ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# భూములు కోల్పోయిన బాధితులకు అండగా ఉంటా..

## ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



(వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి) ఆగస్టు 3 : (జడ్చర్ల )పాలమూరు /రంగారెడ్డి జిల్లాల ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తన సొంత ఖర్చులతో భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో నేను మొదటగా ఉదండాపూర్ అంశాన్ని తీసుకున్నానని తెలిపారు. రిజర్వాయర్ నిర్మాణం సందర్భంగా భూములు, ఇండ్లు కోల్పోయిన వారందరికీ నష్ట పరిహారం చెల్లించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ఇప్పటికే మెజారిటీ బాధితులకు నష్టపరిహారం మంజూరు అయ్యింది. కొంతమంది రైతులకు చెల్లింపులు జరిగాయి. మిగిలినవారికి డిసెంబర్ 9 తేదీ వరకు సమస్యలను పరిష్కరించి నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ గడ్డ పైన పుట్టిన బిడ్డ.. మన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్న మల్లు అనంత రాములు కాలం నుండి మొదలుకుంటే.. నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి వరకు వారి కుటుంబానికి ఈ జిల్లాతో విడదీయరాని అనుబంధం ఉందని ఎమ్మెల్యే అన్నారు . మీరు పుట్టి పెరిగిన ఊరు, భూములను కోల్పోతే ఎంత బాధ ఉంటుందో నాకు తెలుసని అన్నారు. మీ త్యాగంతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారు. మీ త్యాగాలకు ఎవరు వెల కట్టలేరు.. అలాంటి మీతో కలిసి భోజనాలు చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. మీకు ఎటువంటి ఆపద వచ్చినా అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు. అనంతరం భారీ ఎత్తున తరలివచ్చిన నిర్వాసితులతో కలిసి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు కలిసి భోజనం చేశారు. భూములు పోయిన బాధితులు అధిక సంఖ్యలో పాల్గొని తమ బాధలను ఎమ్మెల్యేకి ప్రసంగించారు అధిక సంఖ్యలో బాధితులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు

### కల్తీ నూనె కల్తీ పదార్థాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హోటల్లు

### ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎక్కడ?

వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 4 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో రోజురోజుకు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు హోటల్ పుట్టుకొస్తున్నాయి వాటిలో చాలావరకు కల్తీ నూనె వివిధ పదార్థాలను వాడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు వివిధ ఆహార పదార్థాలను తయారు చేసే సందర్భంలో నూనెను మార్చి మార్చి అదే వాడి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు అయితే హుస్నాబాద్ పట్టణంలో దాదాపు 25 వరకు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు హోటల్ ఉన్నాయి అయితే ప్రజల యొక్క అవసరాన్ని అవకాశంగా చేసుకొని కల్తీ ఆహార పదార్థాలతో ప్రజలు వారు సంపాదించిందంతా హాస్పిటల్ కి ఖర్చు పెడుతున్నారు మరి ఇంత జరుగుతున్నా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎక్కడ అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఎక్కడైనా ఒక సంఘటన జరిగితే తప్ప ఫుడ్ సేఫ్టీ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడడం లేదు మరి పురపాలక సంఘం అధికారులు కూడా అటువైపు కన్నెత్తి చూడడం లేదు దాదాపు పట్టణంలో ఉన్న హోటల్లో బేకరీలలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో శానిటరీ వ్యవస్థను సక్రమంగా చూసే బాధ్యత శానిటరీ ఇన్స్పెక్టర్ ది కానీ సానిటరీ ఇన్స్పెక్టర్ నాకేం సంబంధం లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నాడు కనీసం వాటి వైపు కన్నెత్తి చూడడం లేదు షాపులను తనిఖీ చేసి వాటిలో సానిటరీ వ్యవస్థ సక్రమంగా ఉందా ఆహార పదార్థాలు



నాణ్యతగా ఉన్నాయా లేదా అని చూడడం లేదు మరి పై స్థాయి అధికారులు కూడా ఇవి ఏమి పట్టించుకోవడం లేదు కొన్ని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో మంచూరియా అనే ఆహార పదార్థాన్ని నూనెలో వేసిన తర్వాత దాన్ని తీసి మళ్లీ అదేనునను ఎగ్ ఫ్రైడ్ రైస్ వివిధ ఆహార పదార్థాలకు వాడుతున్నారు ఇదంతా జరుగుతున్న ఫుడ్ సేఫ్టీ అధికారి ఇటువైపు చూడదరు అసలు హుస్నాబాద్ పట్టణంలో ఏం జరుగుతుంది హోటలలో బేకరీలలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో నాణ్యమైన పదార్థాలు విక్రయిస్తున్నారా లేదా అని పరిశీలించడం లేదుమరి ఎవరిని అడగాలి అని హుస్నాబాద్ పట్టణ ప్రజలు అధికారులు ప్రశ్నిస్తున్నారు ఇకనైనా అధికారులు మేల్కొని పట్టణంలోని అన్ని హోటలలో బేకరీలలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించి కల్తీహార పదార్థాలపై చర్యలు తీసుకోవాలని హుస్నాబాద్ పట్టణ ప్రజలు అధికారులను కోరుకుంటున్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే అభివృద్ధి

## నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి



జక్రాన్ పల్లి,ఆర్మూల్, ఆగష్టు3: తెలంగాణ రాష్ట్రంలో వచ్చాకే అభివృద్ధి అవుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. జనహిత పాదయాత్ర కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆర్మూర్ మండల కేంద్రంలో పాదయాత్ర చేసిన తర్వాత ఆదివారం రోజున పివిఆర్ గార్డెన్లో కార్యకర్త సమావేశం లో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధితులుగా హాజరైనారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చాకే మెరుగైన అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తుందని, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత 200 యూనిట్ల విద్యుత్, సన్న బియ్యం, రైతు భరోసా, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి సంక్షేమ పథకాలు అమనవుతున్నాయని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా తిరుగుతున్న సందర్భంగా ఆర్టీసీకి ప్రభుత్వం ఏడు వేల కోట్లు చెల్లించిందని అన్నారు. ఆర్గుల్ గ్రామం అంటే పెట్టింది పేరని, ఇక్కడి నుంచి అర్గుల్ రాజారం మంత్రిగా వ్యవహరించారని అన్నారు. నాణ్యమైన ఎరువులు,నాణ్యమైన విత్తనాలు, రైతులకు ఇస్తుందని చెప్పారు, రైతులకు 20 లక్షల కోట్లు రూపాయలు రుణమాఫీ చేశారని అన్నారు, ఇందిరమ్మ ఇల్లు పేదవాడి కళ అని, పేదవాడి కలను తీర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. సంక్షేమ పథకాల్లో 90% అమలు ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలించి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదని, పేదవాడి గోసను, వినిపించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడిగి అర్హత టిఆర్ఎస్ పార్టీ కి లేదని అన్నారు. స్థానిక సంస్థల్లో ఉమ్మడి జిల్లాలో ప్రతి స్థానం మనమే గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంచిప్ప ప్రాజెక్టు పాత డిజైన్ ప్రకారమే చేస్తున్నావని అన్నారు. రైతులకు రెండు లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వబోతున్నామని అన్నారు. 3,500 ఇందిరమ్మ ఇండ్లు మన నియోజకవర్గంలో మంజూరు చేసి, ఇండ్లు కొన్ని గోడల వరకు కొన్ని స్లాబ్ వరకు వచ్చాయని అన్నారు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రెండు విడతలు మూడు విడతలు డబ్బులు కూడా వచ్చాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డును ఇచ్చిందని, అలాగే సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రావడం నిరుపేదలకు ఉచితంగా రేషన్ కార్డులు పంపించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఆర్మూర్ జక్రన్ పల్లి రైతులు ఎర్ర జొన్న, పసుపు ఉద్యమాలు చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై గత ప్రభుత్వం పెట్టిందని అన్నారు, ఎలక్షన్ సమయంలో మనము ఈ కేసులు కొట్టేపిస్తామని మాట ఇచ్చామని గుర్తు చేశారు. నిజాంబాద్ రూరల్ నియోజవర్గం నుంచి చాలామంది గల్ఫ్ దేశాలకు వెళ్తారని, కొంతమంది మరణించడం వల్ల వారి కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుందని అన్నారు. ప్రవాసి ప్రజావాణిలో ప్రతి మంగళవారం శుక్రవారం వారి కష్టాలను చెప్పుకోవచ్చు అని అన్నారు. గల్ఫ్ లో మరణించిన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క కుటుంబానికి ఐదు లక్షల చొప్పున ఇవ్వడం జరిగిందని అన్నారు. గల్ఫ్ లో మరణించిన కుటుంబాల మహిళలతో కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కలవడం జరిగింది. అనంతరం గల్ఫ్ బాధితుల కుటుంబాలతో రాష్ట్ర వివరాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, ఏ ఐ సి సి సెక్రటరీ సంపత్ కుమార్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఇంచార్జ్ మంత్రి సీతక్క, బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డిలు కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర సమరయోధుల ఎగ్జిబిషన్‌ను జయప్రదం చేయండి

### - ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జహంగీర్

సూర్యాపేట:భారత స్వాతంత్ర ఉద్యమంలో త్యాగాలు చేసిన మహనీయుల చిత్రపటాలతో కూడిన ఎగ్జిబిషన్ ను ఈనెల 5న దురాజ్ పల్లి మైనార్టీ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్నామని ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జహంగీర్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆవాస్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరంలో హిందువులు, ముస్లింలు ఐక్యంగా బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ఉందన్నారు. వేలాది మంది ముస్లిం స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను అర్పించి, దేశభక్తిని చాటారని అన్నారు. స్వాతంత్ర సమరయోధులు చేసిన గొప్ప త్యాగాలను విస్మరించి, ముస్లింల దేశభక్తిని ప్రశ్నించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ అవాస్తవ ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు, స్వాతంత్ర్య పోరాటంలో ముస్లింల పాత్రను వెలుగులోకి తీసుకొచ్చేందుకు ఆవాజ్ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుల ఫోటో ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఫోటో ఎగ్జిబిషన్ ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహ (ఐపీఎస్) హాజరవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆవాస్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ షాకీర్ హుసేని, మహమ్మద్ జానీ పాషా, మహమ్మద్ జమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎఫ్ఐడబ్ల్యు పట్టణ ఉపాధ్యక్షురాలుగా రమాదేవి



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : భారత జాతీయ మహిళా సమైక్య కొత్తగూడెం పట్టణ మూడవ మహాసభ కొత్తగూడెం శేషగిరిభవన్ నందు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ కొత్తగూడెం పట్టణ ఉపాధ్యక్షురాలుగా పోలోజు రమాదేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పట్టణ ఉపాధ్యక్షురాలుగా అవకాశం ఇచ్చినటువంటి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష, మహిళ మండలి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజులలో భారత జాతీయ మహిళా సమైక్య బలోపేతం కొరకు కృషి చేస్తానని తెలిపారు.

## బుద్ధవనం సందర్శించిన సినీనటి యమున





నాగార్జునసాగర్ ఆగస్టు 3 : అంతర్జాతీయ ప్రమాణాలతో నాగార్జునసాగర్‌లో నిర్మించిన బుద్ధవనాని ఆదివారం సినీ నటి యమున సందర్శించారు. నాగార్జునసాగర్ లోని దమ్మ నాగార్జున విపస్సన ధ్యాన కేంద్రంలో గత పది రోజులుగా నిర్వహించిన విపస్యన కోర్సును పూర్తి చేశారు. ఆదివారం బుద్ధ వనం సందర్శించగా మహా స్తూపం లోని సమావేశ మందిరంలో బుద్ధ వనం విశేషాలు తెలిపే వీడియో చిత్రాన్ని వీక్షించిన అనంతరం మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగించారు. వీరికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర లు పంచశీల కండువాతో సత్కరించారు. అనంతరం మీరు బుద్ధ వనంలోని బుద్ధ చరిత వనం, జాతకవనం, ధ్యాన వనములను సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్, బుద్ధవనం విశేషాలను వివరించారు.

## స్నేహబంధం అనేది జీవితానికి నిలువెత్తు ఉదాహరణ: వాసరి రవి

### - రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు



రాయికల్,ఆగస్టు 3: వాయిస్ టుడే : రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు పరస్పరం ఫ్రెండ్‌షిప్ బాండ్స్ కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షుడు వాసరి రవి మాట్లాడుతూ, "స్నేహబంధం అనేది జీవితానికి నిలువెత్తు ఉదాహరణ. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి స్నేహితులు అవసరం. మంచి స్నేహితుడు ఉండటం ఒక్కటే జీవితాన్ని మారుస్తుంది," అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్, ఉపాధ్యక్షులు నాగిరెడ్డి రఘుపతి, చింతకుంట సాయికుమార్,సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, సీనియర్ పాత్రికేయులు సింగిడి శంకరయ్య,వాసం లింబాద్రి, బొంగోని శ్రీనివాస్, శ్యాంసుందర్,మామిడిపల్లి లక్ష్మణ్,కళ్లెం శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ సభ్యులు తీగుళ్ల గోపాల్ రెడ్డి,రసూల్,గన్నవరం గంగాధర్,ఇమ్మడి విజయ్, గంట్యాల ప్రవీణ్ కుమార్, రషీద్,ఉరుమడ్ల సంజీవ్, గట్టుపెల్లి నరేష్ కుమార్,రమాపతి రావు,షాకీర్ పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ పట్టణ పద్మశాలి సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారం

హుజూర్ నగర్ ఆగస్టు 3(వాయిస్ టుడే ప్రతిని) హుజూర్ నగర్ పట్టణ పద్మశాలి సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఆదివారం పద్మశాలి భవన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో నూతన అధ్యక్షులు గా బొడ్డు గోవిందరావు ప్రధాన కార్యదర్శి గా గంజి శివ కోశాధికారి నామని చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు దికొండ వెంకటేశ్వర్లు గుర్రం శీను కొండరాజు ప్రసాద్ కల్వకుంట్ల సైదులు సంగిశెట్టి వెంకటేశ్వర్లు పిండిప్రోలు కోటేశ్వరరావు మరియు కార్యదర్శులు సహాయ కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అఖిలభారత అన్నదాన సత్రం మట్టపల్లి అధ్యక్షులు వీరమల్లు మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ టి పి సి సి మైనార్టీ జనరల్ సెక్రెటరీ అజీజ్ పాషా మండల ఉపాధ్యక్షులు సమ్మెట సుబ్బరాజు హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు పట్టణ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య మరియు భవన నిర్మాణ కమిటీ సభ్యులు మాజీ అధ్యక్షులు ము షం సత్యనారాయణ మాజీ గ్రామపంచాయతీ వైస్ ప్రెసిడెంట్ కోలా మట్టయ్య చిన్నంశ్రీను 18వ వార్డు మాజీ కౌన్సిలర్ కుంట ఉపేందర్ సైదులు ఆర్ కె. తదితర పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బొడ్డు గోవిందరావు మాట్లాడుతూ ఈ సంఘం అభివృద్ధి కోసం సభ్యులందరినీ కలుపుకొని పోతూ వర్గ బేధాలు లేకుండా అభివృద్ధి పదంలో నడవడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.



## బీసీల విద్యా,, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ ఎత్తివేయాలి

### బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు డిమాండ్

హుజూర్ నగర్ ఆగస్టు 3 (వాయిస్ టుడే ప్రతినిధి): బీసీల విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల పై ఉన్న క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన హుజూర్ నగర్ లోని బిసి భవన్ లో ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ... బీసీలకు పారిశ్రామిక పాలసీలో 50% కోటా ఇవ్వాలని హైకోర్టు మరియు సుప్రీంకోర్టు జడ్జిల నియామకంలో ఎస్సీ, ఎస్టీ బీసీ రిజర్వేషన్ ప్రవేశపెట్టాలని ప్రయివేటు రంగంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అయ్యేంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి కేంద్రాన్ని ఒప్పించేందుకు కృషి చేయాలని, రిజర్వేషన్ ప్రక్రియ కేంద్రం పరిధిలోకి వెళ్లిందని తక్షణమే కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు షెడ్యూల్ 9 లో చట్ట సవరణ చేసి 50% రిజర్వేషన్ సీలింగ్ ఎత్తివేయాలని నిజంగా తెలంగాణ లోని బిజెపి ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ ఆమోది%శీ%పజేసేందుకు అవసరమైతే రాజీనామాకు కూడా వెనకాడకూడదని, వెనుకబడిన వర్గాల ప్రతినిధిగా చెప్పుకుంటున్న ప్రధాని మోడీ బీసీ రిజర్వేషన్లకు ఆమోదిస్తారా లేదా అని తేలాల్సి ఉందని బీసీ రిజర్వేషన్ల లో బిజెపి ఎంపీల పాత్ర ఏమిటో,మోడీ పాత్ర ఏమిటో ప్రజలు గమనించాలని బీసీ పక్షపాతులు ఎవరు బిసి వ్యతిరేకులు ఎవరు అనేది స్పష్టంగా అర్థం అవుతుందని ఆయన అన్నారు ముస్లింల పేరిట రిజర్వేషన్లు అడ్డుకునేందుకు బిజెపి ప్రయత్నిస్తున్నదని కేంద్రంలో అధికారంలో ఉండి రిజర్వేషన్ ప్రక్రియను తమ అధికారాన్ని ఉపయోగించి బీసీలకు న్యాయం చేయాల్సింది పోయి బిజెపి వారే హైదరాబాదులో ధర్నా చేయడం హాస్యాస్పదమని ధర్నాలు చేయడం ఎందుకు షెడ్యూల్ నైన్ లో చేర్చే అంశం కేంద్రం పరిధిలో ఉన్నది కాబట్టి అందుకు రాష్ట్ర బిజెపి నాయకత్వం కేంద్ర బిజెపి నాయకత్వంపై ఒత్తిడి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ రైతు సంఘం రాష్ట్ర సమితి సభ్యులు జక్కుల రమేష్ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ జక్కుల రమణ పాల్గొన్నారు



## నాగా సీతారాములు మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలి

### సన్మానించిన యాదవ విద్యావంతుల వేదిక

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 3: యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ ఆధ్వర్యంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నిస్వార్థపరుడు, బీసీ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ నాగా సీతారాములు పార్టీ కోసం చేసిన కృషిని కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఆయనకు జనరల్ సెక్రటరీ పదవి ఇవ్వడం బీసిలకు గర్వకారణమని రాబోయే రోజుల్లో అయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ వెంకన్న, రాష్ట్ర ఇంజనీరింగ్ ఉద్యోగస్తుల అధ్యక్షులు అబ్బు శ్రీనివాసరావు, యాదవ విద్యావంతుల వేదిక పెద్దలు శ్రీనివాస్ యాదవ్, వంశీ యాదవ్, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి బీజేపీలో పాల్గొన్న బీజేపీ నాయకులు

### బీసీలను నయవంచనకు గురిచేయడానికే బీసీ రిజర్వేషన్లు పేరిట కాంగ్రెస్ పార్టీ కపట నాటకం

### మతపరమైన రిజర్వేషన్లతో బీసీలకు అన్యాయం

### భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహాకారంతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి



వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 4 హుస్నాబాద్ ప్రతినిధి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని హనుమాన్ నగర్ లోని 13 వ బూత్ అధ్యక్షులు వరికోలు నాగరాజు ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బీజేపీ – ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమం నిర్వహించి, ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి ,సంక్షేమ పథకాలు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు అవగాహన చేసి, కరపత్రాలు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ. 12 లక్షల కోట్ల సహాకారం చేసి,తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. ఉజ్వల యోజన పథకం ద్వారా 12 లక్షల మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల అందజేశారని తెలిపారు. ఆవాస్ యోజన కింద రూ. 2.50 లను పేదలకు ఇండ్లకు కేటాయించరని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా 80 లక్షల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం జరిగింది. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 31 లక్షల మంది రైతులకు ఏటా రూ. 6 వేలు పెట్టుబడి సాయం అందజేస్తుంది. అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తు కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు భరోసా , బాసటగా నిలుస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతుండటంతో కాంగ్రెస్ పార్టీ కొత్త నాటకం ఆడుతుందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి, కెబినిట్ ఆమోదం తెలిపిన, కేంద్రానికి పంపిన దాంట్లో మతపరమైన రిజర్వేషన్లు కల్పిస్తూ ముస్లింను బీసీలుగా పరిగణిస్తు, నిజమైన బీసీలకు అన్యాయం చేసే విధంగా, కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లు ఉన్నాయని, దాంట్లో నుండి ముస్లింను తొలగించి, మొత్తం 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయించాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. బీసీలను నయవంచనకు గురిచేయడానికే కాంగ్రెస్ పార్టీ బీసీలపై కపట ప్రేమ చూపిస్తుందన్నారు. వెంటనే బీసీ రిజర్వేషన్లలో మతపరమైన ముస్లిం వర్గాన్ని తోలగించి, మొత్తం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేస్తే, భారతీయ జనతా పార్టీ దాన్ని స్వాగతిస్తుందని రాష్ట్ర నాయకత్వం తెలిపినట్లు గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి అవకాశం కల్పిస్తే, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో హుస్నాబాద్ పట్టణ అభివృద్ధి అద్భుతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. పట్టణంలోని ప్రతి అభివృద్ధి పనిలో కేంద్రం వాటా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి, పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లి లక్ష్మయ్య, బొప్పిశెట్టి సాయిరామ్, బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్, నాయకులు ఒగ్గోజు రాంనారాయణ, నంగునూరి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహబంధాలను పదిలపరుచుకోవాలి

### తొర్రూరు సిఐ గణేష్




తొర్రూరు, ఆగస్ట్ 3 వాయిస్ టుడే : స్నేహ బంధాలను పదిల పరుచుకోవాలని తొర్రూరు సిఐ గణేష్ అన్నారు. ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని విశ్రాంతిభవనంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ గణేష్ సమక్షంలో కేక్ కట్ చేసి, ఫ్రెండ్షిప్ బాండ్లు కట్టుకున్నారు. ఒకరికొకరు శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కష్టాన్ని తెలుసుకొని బాధలను తొలగించేందుకు మనసా వాచా ఇష్టపడే బంధమే స్నేహమన్నారు.

మానవ సంబంధాలు నానాటికి మృగ్యం అవుతున్న ఈ రోజుల్లో స్నేహబంధం ఇప్పటికీ తన ఉనికిని చాటుతుందని తెలిపారు. ఆరోగ్యకర స్నేహాన్ని పెంపొందించుకోవాలని, చెడు స్నేహాలు చేసి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. యువత డ్రగ్స్, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని కోరారు. మంచి స్నేహాల వల్ల జీవితంలో అభివృద్ధి సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు దూలం శ్రీనివాస్,చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్, నిర్వాహకులు కల్లూరి నాగేంద్ర చారి, గోపారపు నాగేశ్వరరావు, దామెర సరేష్, శ్రీరామ్ రాజమౌళి, బోనగిరి శంకర్, దేవరకొండ కృష్ణ ప్రసాద్, కె.కృపాకర్ రాజు, మదర్ వాలంటరీ అధ్యక్షుడు సిరికొండ విక్రమ్,లయన్ రేవూరి వెంకన్న, సిరి శ్రీనివాస్, ధరావత్ జై సింగ్, వేర్పుల వెంకన్న, గుణగంటి శ్రీనివాస్,జర్నలిస్టులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గొల్లకురుమలు అన్ని రంగాల్లో ముందుండాలి

### జీఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్

తొర్రూరు, ఆగస్ట్ 3 వాయిస్ టుడే : గొల్ల కురుమలు సంఘటితమై రాజకీయ ఆర్థిక రంగాలలో ముందుండాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ కోరారు. ఆదివారం మండలంలోని వెలికట్ట గ్రామంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిఎంపిఎస్ సభ్యత్వ నమోదును గ్రామ పెద్ద గొల్ల పోసాని రాములు సొసైటీ అధ్యక్షులు నక్క కొమురెల్లి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఇటీవల బ్లూ టంగ్ వ్యాక్సిన్ (నీలి నాలుక) ఉచితంగా వేస్తున్నారని గొర్ల కాపర్లు పశువైద్యంతో మాట్లాడి వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. నేటి గొల్ల కురుమ యువత సంఘటితమై రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేయాలని.... గొల్ల కురుమ హక్కుల సాధన కోసం ఉద్యమాలకు కూడా సిద్ధం కావాలని అన్నారు. గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం గొర్ల కాపరుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ ఎన్నో హక్కులను సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, జిల్లా నాయకులు పోసాని సంతోష్ యాదవ్, ఎద్దు మల్లేష్ యాదవ్, వెలికట్ట గ్రామ యాదవులు యువకులు గొర్ల కాపర్లు తదితరులు పాల్గొన్నారు.




## జనవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

తొర్రూరు, ఆగస్ట్ 3 వాయిస్ టుడే : మండలంలోని చింతలపల్లి గ్రామంలో జన వికాస ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహ హాస్పిటల్ హన్మకొండ సహకారంతో ఆదివారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ జె.శైలజ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మహిళలకు చాలా రకాల అనారోగ్య సమస్యలు, క్యాన్సర్లు వస్తున్నాయని జాగ్రత్త పడాలన్నారు. గ్రామస్తులు వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. సుమారు 130 మందికి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వీరాంజలి,మాజీ సర్పంచ్ కాటం మల్లారెడ్డి, బాలవికాస ప్రతినిధి కవిత,హాస్పిటల్ సిబ్బంది సుభాష్, కృష్ణవేణి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



మానకొండుర్,ఆగస్టు 03(వాయిస్ టుడే): ఈ శ్రావణ మాసంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పనులు వేగవంతం చేయాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.7వ డివిజన్ పరిధిలోని అల్గునూరు గ్రామంలో పలువురు లబ్ధిదారులు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల భూమిపూజ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆషాఢ మాసంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు చేపట్టేందుకు ఆసక్తి చూపించలేక ోపోయారని, ఇప్పుడు శు భప్రదమైన శ్రావణ మాసంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పొందిన వారంతా వెంటనే నిర్మాణాలు చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఇళ్లు మంజూరు చేయక నిరుపేదల్లో నిరాశ మిగిల్చిందన్నారు.అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిరుపేదలకు ఇందిమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ వారి సొంతింటి కలను సాకారం చేస్తున్నదని చెప్పారు.గూడు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలన్నదే ఇందిరమ్మ ఇంటి పథకం ఉద్దేశమని,దానికి అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు రమేశ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్,8వ డివిజన్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్,పార్టీ నాయకులు కాల్వ మల్లేశ్,కంది అశోక్ రెడ్డి,జాప ప్రశాంత్ రెడ్డి, చిందం కిష్టయ్య, అయితం మహేష్,

## హోమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు

కరీంనగర్, ఆగస్టు 03(వాయిస్ టుడే): హోమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయంలో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలియజేశారు.ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ ఈ ప్రపంచంలో స్నేహానికంటే మించినటువంటి రిలేషన్షిప్ మరొకటి లేదని. అన్నదమ్ముల మధ్యనైనా పరి పొచులు రావొచ్చేమో కానీ స్నేహితుల మధ్య ఎలాంటి సందర్భంలో కూడా అలా జరుగదు అని అన్నారు. కేక్ కట్ చేసి ,ఫ్రెండ్స్ అందరికీ కూడా ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ధనపురి సాగర్, రాఘవేంద్ర,ముని గోపాల్ ,శంకర్ , రహీం పాల్గొన్నారు.



# ప్రజా పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులు

## బీఆర్ఎస్ పాలనలో దొడ్డు బియ్యం పక్కదారి

## పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ వెల్లడి



శంకరపట్నం, ఆగస్టు 03(వాయిస్ టుడే): గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ఆయన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో ప్రజా పంపిణీ వ్యవస్థ పక్కదారి పట్టిందని ఆరోపించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు, ముఖ్యంగా నిరుపేదలకు మేలు జరగాలనే తలంపుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా సమూల మార్పులకు శ్రీకారం చుట్టిందని ఆయన చెప్పారు.

అందులో భాగంగానే సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని ఆయన వెల్లడించారు. బీఆర్ఎస్ పాలనలో దొడ్డు బియ్యంతో రీసైకిలింగ్ దందా జోరుగా సాగిందని, తినలేని పరిస్థితుల్లో కోళ్ల దాణా కింద దొడ్డు బియ్యం అమ్ముకున్న పరిస్థితులు ఉండగా,కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కడుపు నింపేలా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నదని మంత్రి వివరించారు. జిల్లా ఇన్చార్జ్ మంత్రి,తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో రెండు కోట్ల 81 లక్ష మందికి దొడ్డు బియ్యం అందిస్తే నేడు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గం ఎమ్మెల్యేలు దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాన్ని తెలంగాణలో ప్రవేశపెట్టి నేడు మూడు కోట్ల 17 లక్షల మందికిసన్నబియ్యాన్ని అందిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ హయంలో అర్హులైన పేదలకు, ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించు కొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా పోలీస్ కమిషనర్ గౌడ్ అలం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజ వాకేడి, తహసిల్దార్ కే సురేఖ, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కొత్తగట్టు మత్స్య గిరీంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ కోరెం రాజిరెడ్డి, మాజీ చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి, పార్టీ నాయకులు తిరుపతి, సదానందం, మహమ్మద్ షారుక్, ఆడెపు అజయ్ పాల్గొన్నారు.

## ఈనెల 13న జరిగే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 3: వికలాంగుల వృద్ధుల ఒంటరి మహిళల పెన్షన్ దార్ల హక్కుల సాధనకై ఈనెల 13 న మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బోయిన్పల్లి మండలం నుండి వికలాంగులు వృద్ధులు ఒంటరి మహిళలు చేనేత కార్మికులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ కోరారు. బోయినపల్లి మండల కేంద్రంలో ఆదివారం వృద్ధులు, వితంతువులు వికలాంగులతో ఒంటరి మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల సందర్భంగా ప్రకటించిన విధంగా వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు చేనేత కార్మికులకు 4000 రూపాయలు అలాగే వికలాంగులకు 6000 రూపాయల పెన్షన్ ఇప్పటివరకు ఇవ్వడం లేదని పెన్షన్ పెంచే విధంగా ఈనెల 13న హైదరాబాదులో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే అసెంబ్లీ ముట్టడికి భారీ సంఖ్యలో పెన్షన్ దారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు ఖానాపూర్ లక్ష్మణ్ ,ఎలగందుల బిక్షపతి ,జిల్లా కో- కన్వీనర్ కత్తెరపాక రవీందర్ , అక్కనపల్లి పరశురాములు, కన్నం సాగర్ ,ఇల్లందుల రాజు ,కొంకటి రమేష్ లు ఉన్నారు



## శ్రీ గీత జ్ఞాన జ్ఞాన మందిరం ప్రారంభం

### భక్తులకు ప్రవచనాలు వినిపించిన స్వామీజీలు

### ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న బోయినపల్లి

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 3: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో శ్రీ శ్రీ పరమహంస రామనంద స్వామి యోగాశ్రమంలో ముక్తానంద స్వామి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ గీత ధ్యాన జ్ఞాన మందిరాన్ని ప్రముఖులచే ప్రారంభించుకున్నారు. దీంతో బోయినపల్లిలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. శ్రీ గీత ధ్యాన జ్ఞాన మందిరాన్ని భక్తుల సహాయ సహకారాలతో నిర్మించగా పుణ్యాహవచనం ,యజ్ఞం ,హోమం అభిషేకాలు నిర్వహించిన అనంతరం ధ్యాన మందిరాన్ని ముక్తానంద స్వామి తో పాటు పలువురు స్వాములతో కలిసి ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కాగ వారికి రాధానంద స్వామి, శ్రీ నారాయణ నంద స్వామి, శ్రీ భూపతి శ్రీనివాస్ ,కోడం భూమయ్య ,శ్రీ సాయిరాం శ్రీ గసికొండ దామోదర్, శ్రీ మాతా శ్రీ శివ ప్రీయలు హాజరై భక్తి గీతాలు పాడి ప్రవచనాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా దూస భాస్కర్ మాట్లాడుతూ ఆశ్రమంలో ప్రతినిత్యం పూజలు హోమాలు అభిషేకాలు నిర్వహించబడతాయని తెలిపారు ప్రతి అమావాస్యకు ముందు రోజు చతుర్దశి రోజు భగవద్గీత ,పారాయణం, గీతోపదేశం ,ప్రవచనాలు సందేశాలు వినిపించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు .భక్తులు రోజు జరిగే నిత్య పూజలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. కార్యక్రమంలో దూస భాస్కర్ ,బిల్లా రాకేష్ ,శ్రీపతిశ్రీనివాస్ ,శ్రీపతి దేవయ్యతో పాటు భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సహకార సంఘ ప్రధాన కార్యాలయ భవనం ఆవిష్కరణ



మానకొండూర్,ఆగస్టు 03(వాయిస్ టుడే): మానకొండూర్ మండలం, గట్టుదుద్దెనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన విశాల సహకార సంఘ ప్రధాన కార్యాలయ భవనం,షాపింగ్ కాంప్లెక్స్ మరియు సంఘ వ్యవస్థాపకులు దిగంవత అనభేరి వెంకటరమణ రావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివ నలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు బీసీ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పాల్గొన్న మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ

## పెన్షనర్ల చలో హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయండి

### టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్



హుజురాబాద్ ఆగస్టు 3 (వాయిస్ టుడే): పెన్షనర్ల సమస్యల సాధన కొరకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమన్వయ సమితి పిలుపుమేరకు ఈ నెల 11వ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్, గౌరవాధ్యక్షుడు కట్ట నాగభూషణ చారి మాట్లాడుతూ ఏప్రిల్ 2024 నుండి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ పెన్షనరీ బెనిఫిట్స్ ఇప్పటివరకు చెల్లించకపోవడం ,జూలై 2023 నుండి నూతన పిఆర్సి అమలు చేయకుండా ఐదు డీఏలను పెండింగ్లో పెట్టి రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేయడం పెన్షనర్స్ ను మానసికంగా ఇబ్బందికి గురి చేయడం తప్ప మరొకటి కాదని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అదేవిధంగా పెన్షనర్స్ కు ఈ హెచ్ ఎస్ స్కీమును అందుబాటులోకి తేవడం, తాము మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు పరచి,పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనందున రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమన్వయ సమితి తమకు సంబంధించిన అనేక సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర రాజధానిలో ఈ నెల 11వ తేదీన ఇందిరాపార్క్ వద్ద ప్రత్యక్ష కార్యాచరణ రూపంలో మహా ధర్నా కార్యక్రమాన్ని తలపెట్టినందున ఇట్టి మహా ధర్నాకు రాష్ట్ర నలుమూలల నుండి పెన్షనర్లందరూ పెద్ద ఎత్తున తరలి వచ్చి అధిక సంఖ్యలో,ధర్నా కార్యక్రమంలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# ప్రజల కోసం నిస్వార్ధంగా పనిచేసేది కమ్యూనిస్టులే

### - సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



జమ్మికుంట ఆగస్టు 3 (వాయిస్ టుడే): ప్రజల కోసం నిస్వార్ధంగా పనిచేసేది కమ్యూనిస్టులు మాత్రమేనని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. భారత స్వాతంత్రం కోసం వీరోచితంగా పోరాడింది కమ్యూనిస్టులేనని తెలిపారు. కాంగ్రెస్ కంటే ముందుగానే దేశానికి స్వరాజ్యం కావాలని బ్రిటిష్ రాజ్యం పోవాలని డిమాండ్ చేసింది కమ్యూనిస్టులేనని తెలిపారు. భారత రాజకీయాలలో కమ్యూనిస్టులు లేని చరిత్ర లేదన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం మహోత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపింది కమ్యూనిస్టులేనన్నారు. ఆ పోరాటంలో పేద ప్రజలకు దున్నేవానికి భూమి అంటూ 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచారని గుర్తు చేశారు. నీతికి నిజాయితీకి మారుపేరుగా కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో సిపిఎం పాత్ర గణనీయమన్నారు.

అతివాద మితవాద పెడధోరణిల నుండి కమ్యూనిస్టు ఉద్యమాన్ని రక్షించింది సిపిఎం పార్టీ మాత్రమే అన్నారు. 1920లో భారత దేశంలో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ దేశం కోసం ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసిందన్నారు . నేడు బూర్జువా భూస్వామి ప్రభుత్వాలు కార్పొరేట్ విధానాలను అవలంబిస్తూ పారిశ్రామికవేత్తలకు మేలు కలిగిస్తున్నారని పేద ప్రజల పైన అనేక భారాలు మోపుతున్నారని అన్నారు. దేశ రక్షణ నేడు కమ్యూనిస్టులపైనే ఆధారపడి ఉందన్నారు. మతం పేరుతో కులం పేరుతో దేశంలో విద్వేషాలను వైశ్యామ్యాలను బిజెపి పెంచి పోషిస్తున్నది అన్నారు. భారత లౌకిక రాజ్యాంగాన్ని మతరాజ్యాంగం మార్చే కుట్రతో బిజెపి పనిచేస్తుందన్నారు మతోన్మాద కార్పొరేట్ విధానాలతో దేశ సార్వభౌమత్వానికి నష్టం కలిగిస్తున్నారన్నారు. పార్టీ స్వతంత్ర బలాన్ని పెంచుకుంటూనే వామపక్ష ప్రజాతంత్ర ఐక్య సంఘటన నిర్మాణ కోసం కృషి చేస్తుందన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు, దారిద్రం, పేదరికం, నిరుద్యోగం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, కొప్పుల శంకర్, సమ్మయ్య, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

### గంగిపల్లి గ్రామంలో ఇంటింటి బిజెపి సందేశ పత్రం

### మాజీ కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్ రావు

మానకొండూర్,ఆగస్టు03(వాయిస్ టుడే): మండలంలోని గంగిపల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి- మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గంగిపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు. బిజెపితోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని తెలియజేశారు. నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలందరికీ లబ్ధి చేకూరిందని తెలియజేశారు. అనంతరం గంగిపల్లిలోని పోలింగ్ బూత్ కమిటీలను పరిశీలించారు. అనంతరం రామాలయం దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కేంద్ర ఫిలిం బోర్డ్ సభ్యులు రంగు భాస్కరాచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి తిరుపతి రాజు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బండ రాజిరెడ్డి బూత్ అధ్యక్షులు రధారపు సాగర్,బుర్ర సంపత్, ఆకుల మధు,రావుల వెంకట రాజం,ముల్కల శ్రీనివాస్,తిక్క దేవేందర్, నాయకులు కనకం నాగయ్య, కాట మొగిలి, కాసిడి రాజు, పిట్టల అంజయ్య, మంత్రి జితేందర్, రాధారపు రాజకుమార్, ఎనగందుల సంపత్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సహకార అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం

### పలు తీర్మానాలకు ఆమోదం

కరీంనగర్, ఆగస్టు 03(వాయిస్ టుడే): కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ కరీంనగర్ సర్వసభ సమావేశం రెవెన్యూ గార్డెన్స్ కరీంనగర్ నందు నిర్వహించరు. ఈ సభకు గడ్డం విలాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాలకవర్గ సభ్యులతో పాటు సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశం నందు బ్యాంక్ సీఈఓ బ్యాంకు యొక్క ఆస్తులు అప్పులు వివరాలు తెలియజేశారు అనంతరం అధ్యక్షులు పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ తీర్మానంలో హైకోర్టు తీర్పును సభ ముందు నుంచి (21549ఆఫ్2025) సభ్యుల నుంచి ఆమోదం తీసుకొన్నాం. ఈ తీర్మానం ప్రకారం గత కమిటీ అనగా 2007 నుండి 2017 వరకు ఉన్న పాలకవర్గ సభ్యులైన ఈ క్రింది సభ్యులను సభ్యత్వం నుండి తొలగించుటకు సభ ఆమోదం పొందినాము. సభ్యత్వం తొలగించిన వారి పేర్లు కర్ర రాజశేఖర్, ఎండి షమియోద్దీన్, ఈ లక్ష్మణ్ రాజు, వరాల జ్యోతి, దేశ వేదాద్రి, అనురాగ్ కుమార్, కే రవి, సరళ ప్రసాద్, వజీర్ తాటికొండ భాస్కర్, భాషేటి కిషన్, బొమ్మరాది సాయి కృష్ణ, దునిగంటి సంపత్, తాడ వీరారెడ్డి, ముత్తసాని క్రాంతి లు ఉన్నారు. వీరిని బ్యాంకు సభ్యత్వం నుండి శాశ్వతంగా తొలగించడానికి సభ ఆమోదం పొందాము. అలాగే బైలా నంబర్ టు కు సంబంధించి గతంలో ఉన్న బైలా ప్రకారం వ్యవహారిక విస్తీర్ణం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉన్నదానిని పాత బైలా ప్రకారం 10 కిలోమీటర్లుగా సభ ఆమోదం తెలిపినది. ఎక్కడైతే బ్రాంచ్ ఓపెన్ చేస్తాము ఆ బ్రాంచ్ చుట్టుపక్కల పది కిలోమీటర్లు అని అర్థం అన్నారు. ఈ సమావేశంలో మడుపు మోహన్ ముక్క భాస్కర్, రేగొండ సందీప్, మూల లక్ష్మి విద్యాసాగర్, మంగి రవీందర్, నాగుల సతీష్ ,మర్గ రాజు, గంజి అంజయ్య, బ్యాంక్ సీఈవో నునుగొండ శ్రీనివాస్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు



## బోయినపల్లిలో వాహనాల తనిఖీ

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 3: బోయినపల్లి మండల కేంద్రంలో పోలీసులు వాహనాల తనిఖీని విస్తృతంగా నిర్వహించారు. బోయినపల్లి నుండి గంగాధర కు వెళ్లే రహదారిలో ఎస్సై రాజ కుమార్ తనిఖీలు చేపట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ వ్ టెస్టులు నిర్వహించారు అలాగే వాహన ధ్రువ పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి వాన దారుడు విధిగా లైసెన్స్ ఇన్సూరెన్స్ అర్ సి దగ్గర ఉంచుకోవాలని తెలిపారు .తాగి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇట్టి తనిఖీల్లో ఏఎస్ఐ మల్లేశం, సిబ్బంది ఉన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అడుగులు

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి, ఆగస్టు 03(వాయిస్ టుడే): ప్రజా పాలన ప్రగతి బాటలో భాగంగా చొప్పదండి నియోజక వర్గం రామడుగు మండలం షా నగర్ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరా శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి,రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,జిల్లా కలెక్టర్ మరియు అధికారులతో చొప్పదండి నియోజక వర్గ శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం కలిసి రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

